# మనం కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

గురువారం | 30 | అక్టోబర్ | 2025 | పేజీలు : 13


## వివాహ వేడుకలో కేంద్ర మంత్రి బండి సంజయ్



కరీంనగర్, అక్టోబర్ 29(మనం ప్రతినిధి): బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు , మాజీ ఎంపీటీసీ రంగు భాస్కరాచారి చిన్న కుమారుడు విశ్వ సాయి వివాహ వేడుకకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరయ్యారు. కరీంనగర్లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన వివాహ మహోత్సవ కార్యక్రమానికి కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాజరై నూతన వధూవరులు విశ్వసాయి , శివాని లను ఆశీర్వదించారు.





# మహిళా కమిషన్ చైర్మన్ అడ్రస్ ఎక్కడ...?

### ఘటన స్థలానికి సందర్శించని కలెక్టర్...!

సొంత ఇలా కాలాలో ఇంత ఘటన జరిగిన హాజరుకాని మహిళా కమిషన్ చైర్మన్..!!

అధికార యంత్రాంగం పనితీరు ఇదేనా...?

ఆడపిల్లలపై ఇంత అఘాయిత్యం జరుగుతున్న ఎమ్మెల్యేలకు మంత్రులకు చీమకుట్టినట్టు కూడా లేదా...?

పాఠశాలను సందర్శించ లేకపోవడంలో ఆంతర్యం ఏంటి...?

ఉప ఎన్నికపై ఉన్న మక్కువ ఆడపిల్లలకు రక్షణ కల్పించడంలో లేదా...?

ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలు అంటే అంత చులకన

ప్రతిపక్షాలు విషయం తెలుసుకుందామంటే పోలీస్ బందోబస్తుతో అడ్డుకోవడం సభాబేనా

డీఈఓ ను కూడా సస్పెండ్ ఎందుకు చేయడం లేదు

మంత్రులు ఎమ్మెల్యేలు ఎందుకు సందర్శించలేకపోతున్నారో

మహిళా కమిషన్ చైర్మన్ ఊరు నుండి మూడు కిలోమీటర్ల దూరం ఘటన స్థలం...

ఎక్కడో కార్పొరేట్ పాఠశాలను సందర్శించి టీవీలలో పేపర్లలో క్లిక్ కావడం కాకుండా సొంత ఇలకాలలో ఇంత అవమానం జరుగుతున్న సందర్శించకపోవడం శోచనీయం.

4 లో

పేద మధ్యతరగతి కుటుంబీకులే ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులుగా వెళుతున్న తరుణంలో వారిపై జరుగుతున్న అఘాయిత్యాలను ఆదమచిపోతున్న ప్రభుత్వ యంత్రాంగం ఒక వైపు నాయకులు మరోవైపు ప్రజా ప్రతినిధులు అధికారులు మైకులమట్టుకే మాటలకే పరిమితం కావడంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినిలపై ఇంత అఘాయిత్యాలు జరుగుతున్నాయి. పేద విద్యార్థులపై ఎందుకు ఈ చులకన అంటూ ప్రజానీకం వైపు దుమ్మెత్తి పోస్తున్న పరిస్థితి పై ‘‘మనం’’ ప్రత్యేక కథనం..

- (కరీంనగర్, మనంప్రతినిధి)

## కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి కేంద్ర నిధులు



15వేల మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్లు

అంగన్వాడీ టీచర్లకు ఉచితంగా ట్యాబ్స్

ప్రభుత్వాసుపత్రుల్లో మందులకు నిధులు ఇస్తాం

పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు

మంజూరైన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, దిశ కమిటీ చైర్మన్ బండి సంజయ్

8 లో

## జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు

అత్యధికంగా మంచిర్యాలలో 21 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

ఎల్లంపల్లి ప్రాజెక్టు 13 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ అధికారుల హెచ్చరిక

3 లో



## ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల దూరష

పేదవారికి శాపం

కమిషన్ కోసం పేదవారి ప్రాణాలతో చెలగాటం

అర్హత లేని వారితో గుండె పరీక్షలు




వివరాలు మెయిన్ లో

## మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్థవంతంగా చేపట్టాలి

2 లో



అవసరమైన వివరాలను సంబంధిత శాఖ అధికారులు అందించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

# కపాస్ కిసాన్ ఆప్ పై అవగాహన

**కాసిపేట, అక్టోబర్ 29 (మనంన్యూస్)**కాసిపేట మండలం మల్కెపల్లి, గోండుగూడ గ్రామ రైతులకు బుధవారం మండల వ్యవసాయాధికారి ప్రభాకర్, కపాస్ కిసాన్ ఆప్ పై అవగాహన కల్పించారు. ప్రతి రైతు తమ స్వంత మొబైల్ యాప్ ద్వారానే క్రాప్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు.పత్తి పంట మద్దతు ధర పొందాలంటే 8-12శాతం తేమ కలిగి వుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీధర్, సంధ్యారాణి, రైతులు పాల్గొన్నారు.



# జనత సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, అక్టోబర్ 29, (మనం న్యూస్ ):** ఆధ్వర్యంలో బుధవారం వినయ్ అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 369 వ సారి కాంట్రా చౌరస్తా, పల్లెటూరు బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు జనహిత సేవాసమితి అధ్యక్షుడు సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ అపోహలు వీడి నేత్ర అవయవ దానకి ముందుకు రావాలని నేత్రదాన దాత కీర్తిశేషులు ధోని కృష్ణమూర్తి స్ఫూర్తితో ముదుగు రావాలని పిలుపునిచ్చారు. డోలి కృష్ణమూర్తి జ్ఞాపకార్థం జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలు ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో నేత్రదాన కుటుంబ సభ్యులు డోలి సుష్మ సుకుమార్ దంపతులు జనహిత సేవ సమితి ఉపాధ్యక్షులు కందుల రాజన్న, కార్యవర్గ సభ్యులు భీమిని కనకయ్య, నందిని ప్రసాద్, ఇచ్చ గోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 12వ వార్డులో సిసి రోడ్లు ప్రారంభం



**బెల్లంపల్లి, అక్టోబర్ 29, (మనం న్యూస్ ):** బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో కాల్ టాక్స్ లోని సారు గిడ్డి నుండి బొమ్మ శ్రీనివాస్ రెడ్డి వరకు 1.60 లక్షలతో సిసి రోడ్ పనులను 12వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ శ్రీలత రమేష్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు ప్రారంభించడం జరిగిందని, బెల్లంపల్లి మున్సిపల్ అభివృద్ధిలో ఎమ్మెల్యే పాత్ర కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు నెల్లి సమ్మయ్య, ఈగ నరసయ్య, ఉప్పుల శంకర్, దుండ్ర రవికుమార్, బంక కుమార్, సౌందర్ రాజన్, బొమ్మ శ్రీనివాస్, తాటికొండ రమేష్, వెంకటేష్ మేస్త్రి, మహిళలు భాగ్యలక్ష్మి, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, కాంట్రాక్టర్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ జిల్లా ఇంచార్జీగా దాగం శ్రీనివాస్

**బెల్లంపల్లి, అక్టోబర్ 29, (మనం న్యూస్ ):** బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా ఇంచార్జీ గా బీ ఎస్పీ బెల్లంపల్లి అసెంబ్లీ నియోజక వర్గ అధ్యక్షుడు దాగం శ్రీనివాస్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్, స్టేట్ కోఆర్డినేటర్ నిషాని రామచంద్ర లు బుధవారం నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు.రాష్ట్రం లో బీ ఎస్పీ పార్టీ ని బలోపేతం చేసేందుకు అన్ని జిల్లాల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. జిల్లా లో పార్టీ ని బలోపే తం చేసేందుకు రాష్ట్ర నాయకత్వం తనకు ఇచ్చిన జిల్లా ఇంచార్జీ బాధ్యతలు నెరవేరుస్తానని అయన ప్రేకొన్నారు. మంచిర్యాల జిల్లా లో పార్టీ ని అన్ని మండలాల్లో, మూడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో పటిష్టం చేస్తానని తెలిపారు. ప్రజాసమస్యల పై జిల్లా ప్రజలను మమేకం చేస్తానని జిల్లా ఇంచార్జి తెలిపారు. కాగా తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర నాయకత్వానికి శ్రీనివాస్ కృతజ్ఞతలుతెలిపారు.అంబేద్కర్, కాన్సీరామ్ లఆశయాల సాధనకు కృషిచేస్తామన్నారు. కార్యకర్తలను మాయావతి బాటలో నడిపిస్తానన్నారు.



# ఎన్ హెచ్ 63 జాతీయ రహదారిపై మహిళలు ధర్నా



**కోటపల్లి, అక్టోబర్ 29,( మనం న్యూస్ ):** కోటపల్లి మండలంలోని రాంపూర్ గ్రామం వద్ద ఎన్ హెచ్ 63,జాతీయ రహదారిపై మహిళలు బుధవారం ధర్నా చేశారు, చెన్నూర్ నుండి శిరోంచ రూటులో ఆర్ టి సి బస్సులు రాంపూర్ గ్రామ బస్ స్టాండ్ వద్ద ,గాఏ రహదారి పై బస్ ఆపడంలేదని ప్రయాణికులను ఇబ్బంది పెడుతున్నారని మహిళలు అన్నారు, కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ వర్షన్ని లెక్క చేయకుండా 3,గంటల పాటు నిరసన తెలిపారు,దీనితో 2,కిలోమీటర్ల మేరా స్థంభించిన వాహనాలు,కోటపల్లి ఎస్ ఐ రాజేందర్ చొరవచేసుకొని మంచిర్యాల డిఎం తో ఫోన్ లో మహిళలతో మాట్లాడిచ్చి ధర్నాను సద్దుమనుగు చేసారు, దీంతో ఎస్ఐ రాజేందర్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలయజేశారు,

# నవంబర్ 1 న చలో హైదారాబాద్



**జన్నారం అక్టోబర్ 29(మనం న్యూస్):** జన్నారం మండల ఎం.ఆర్.పి.ఎస్ ఆధ్వర్యంలో నవంబర్ 1 న ఎం.ఆర్.పి ఎస్.వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మండల అధ్యక్షుడు కార్యదర్శి కందుకూరి ప్రభుదాస్.జంగం రవి లు బుధవారం ప్రకటనలో తెలిపారు.మన దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గావాయి పై అక్టోబర్ 7 న న్యాయస్థానంలో న్యాయవాది రాకేష్ వార్ బూటు విసరడానికి నిరసనగా చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఒక సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పై ఇలా జరగడం చాలా హేయమైన చర్య అని బూటు విసిరి దాడికి యత్నించిన న్యాయవాదిని శిక్షించాలన్నారు.

# విద్యార్థుల బ్యాంకు ఖాతా వివరాలను సవరించుకోవాలి

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి

**మంచిర్యాల అర్బన్,అక్టోబర్ 29(మనం న్యూస్):** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు తమ విద్యార్థుల బ్యాంకు ఖాతా, ఐ ఎఫ్ ఎస్ సి కోడ్ వివరాలను సవరించుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎం.టి.ఎఫ్. ప్రొసీడింగ్ లను జనరేట్ చేసి ట్రెజరీ అప్ లోడ్ చేసినప్పుడు విద్యార్థుల ఈ- పాస్ బ్యాంక్ ఖాతా, ఐ ఎఫ్ ఎస్ సి కోడ్ సరిగా లేదని చూపిస్తుందని, ఈ కారణంగా బిల్లులు ట్రెజరీ అప్లోడ్ చేయడం సాధ్యం కాదని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల బ్యాంకు ఖాతా, ఐ ఎఫ్ ఎస్ సి కోడ్ తనిఖీ చేసుకోవాలని, సవరించేందుకు, ఎం. టి. ఎఫ్. బిల్లులు జారీ చేయడానికి జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని ఎఫ్ - 5 లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో పూర్తి వివరాలతో జాబితా తయారుచేసి ఆయా కళాశాలల కవరింగ్ లేఖలతో సమర్పించాలని తెలిపారు.

# ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా అమ్మకు అక్షరమాల

**మంచిర్యాల రూరల్ ,అక్టోబర్ 29 (మనం న్యూస్) :** ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా అమ్మకు అక్షరమాల కార్యక్రమం అమలుకు సంబంధించి జిల్లాలోని ఇతర శాఖలతో సమన్వయ సమావేశం బుధవారం జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీర పురుషోత్తం నాయక్ అధ్యక్షతన, వయోజన విద్యాశాఖ కార్యాలయంలో జరిగింది . ఈ కార్యక్రమం ను ఉద్దేశించి పురుషోత్తం మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం లో భాగంగా జిల్లాలో 31435 నిరక్షరాస్యులు మరియు వారికి చదువు నేర్పించుటకు 3013 వాలంటీర్ టీచర్స్ ను గుర్తించి ఉల్లాస్ ఆప్ లో నమోదు చేయడం జరిగిందని , నిరక్షరాస్యులను అక్షరాస్యులు గా చేసే ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి , ప్రతి గ్రామ సంఘం నుండి ఇద్దరు ఓబి లకు మరియు వివో ఏ లకు గురువారం నుండి రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన సి ఆర్ పి లచే శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని , శిక్షణ కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి , డి వై ఎస్ ఓ హనుమంత రెడ్డి , జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి , డిపిఎం రామచందర్ , సి ఆర్ పి లు తిరుమల , అమీనా, డి పి ఆర్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్థవంతంగా చేపట్టాలి

### అవసరమైన వివరాలను సంబంధిత శాఖ అధికారులు అందించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,అక్టోబర్ 29 (మనం ప్రతినిధి):** అమృత్ 2.0 పథకం క్రింద జి.ఐ.ఎస్. ఆధారిత మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్థవంతంగా చేపట్టాలని, ఇందు కొరకు అవసరమైన వివరాలను సంబంధిత శాఖల అధికారులు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.టి.సి.పి. సంయుక్త సంచాలకులు, అమృత్ 2.0 నోడల్ అధికారి అశ్విని, మంచిర్యాల డి.టి.సి.పి.ఓ. సంపత్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో మాస్టర్ ప్లాన్ రూపకల్పన అంశంపై మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, మందమర్రి మున్సిపల్ అధికారులకు మొదటి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జి ఐ ఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. నగరం ప్రస్తుత స్థితిని అర్థం చేసుకోవడానికి, 20 సంవత్సరాల వరకు భవిష్యత్తు అవసరాలు అంచనా వేయడానికి ప్రాదేశిక వివరాలను సేకరించాలని తెలిపారు. డిజిటల్ మ్యాపింగ్ లో డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి భూ వినియోగ మ్యాప్లు రూపొందించవచ్చని, నూతన డేటాను ప్రతిబింబించేలా జి ఐ ఎస్ ఆధారిత ప్లాన్లను నవీకరించవచ్చని, తద్వారా అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. సమగ్ర ప్రణాళిక ద్వారా భవిష్యత్తు అభివృద్ధికి భూ వినియోగం, భవన నిర్మాణం, రవాణా, వివిధ రంగాల అభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. 2051 సంవత్సరం నాటికి జనాభా మరింత పెరిగే అవకాశం ఉందని, తరగతుల వారీగా జనాభా ప్రాతిపదికన ప్రజలకు అవసరమైన ఇండ్లు, త్రాగునీరు, రహదారులు, ఇతర ప్రజాసేవలు ప్రణాళికాబద్ధంగా అందించేందుకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ రూపొందించాలని తెలిపారు. ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా, ఉద్యానవనాలు, పచ్చదనం అభివృద్ధి చేయడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడం, వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించడంలో భాగంగా ప్రజా రవాణా వ్యవస్థను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 37.67 కిలోమీటర్ల ఏరియాలో, మందమర్రి మున్సిపల్ పరిధిలో 38.98 కిలోమీటర్ల ఏరియాలో డ్రోన్, సోషియో ఎకనామిక్ సర్వే పూర్తి చేయడం జరిగిందని, ముసాయిదా మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయి సర్వే, గ్రౌండ్ ట్రూతింగ్ కార్యకలాపాల సమయంలో అవసరమైన మద్దతును అందించాలని, సిబ్బంది అందరికీ గుర్తింపు కార్డులు జారీ చేయాలని, కార్యక్రమ నిర్వహణ కొరకు టిపిబివోలు, వార్డు ఆఫీసర్ లను సహాయకులుగా నియమించి బృందాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. సంబంధిత కార్యకలాపాల నిర్వహణలో మున్సిపాలిటీలో పబ్లిక్ నోటీస్ జారీ చేయాలని, సర్వే కార్యకలాపాల సమయంలో కన్సల్టెంట్ లకు అవసరమైన సహాయం అందించాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో రూపొందించే జి ఐ ఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సమర్థవంతంగా తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామి పనులపై గ్రామస్థులకు అవగాహన



**జైపూర్ అక్టోబర్ 29(మనం న్యూస్ ):** మండలంలోని ముదిగుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో, బుధవారం జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు అధ్యక్షతన 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను చేపట్టబోయే ఉపాధి హామీ పనుల గుర్తింపు నిమిత్తం గ్రామ సభ నిర్వహించి యొక్క గ్రామ సభలో ఉపాధి హామీ పథకంలో భాగంగా కింద తెలిపిన మీకు యోగ్యమైన ఉపయోగ పడే పనులను వినియోగించుకోవాలని గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది. అనంతరం మొబైల్ ఆప్ తనిఖీ నిర్వహించి శానిటేషన్ పనులను సక్రమంగా చేయాలని 100% ఇంటి పన్నులు వసూలు తొందరగా పూర్తి చేయాలనీ అలాగే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు త్వరగా ఇల్లు పూర్తి చేసుకోవాలని సూచించడం జరిగింది. గ్రామ పంచాయతీ రోజు వారి పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించనైనది. ఉపాధి హామీలో గుర్తించిన పనులు. 1.పశువుల పాక 2.కోళ్ళ షెడ్ 3.అజోల్లా 4.నాడెపు కంపోస్టు పిట్ 5.మట్టి రోడ్డు నిర్మాణం 6.చిన్న ఊట కుంటలు 7.ఫారం ఫండ్ 8.మామిడి తోటల పెంపకం 9.ఫారెస్ట్ కందకాలు 10.కొబ్బరి తోటల పెంపకం. పలు పనులను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో, పంచాయతీ కార్యదర్శి సురేష్ ఉపాధి హామీ టెక్నీకల్ అసిస్టెంట్ శిరీష ఫీల్ అసిస్టెంట్ గ్రామ పంచాయతీ ప్రజలు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహన ప్రమాదంలో హైదరాబాద్‌లో భీమిని యువకుడు మృతి



**భీమిని, అక్టోబర్29మనం న్యూస్:** భీమిని మండలం భీమిని గ్రామానికి చెందిన కచ్చకాయల సాయికిరణ్ ( 21) మంగళవారం సాయంత్రం హైదరాబాదులో జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో మృతి చెందిన ఘటన వెలుగు చూసింది. మృతుని తల్లి విమల తెలిపిన వివరాల ప్రకారం వివరాల ప్రకారం సాయి కిరణ్ గత కొంతకాలంగా హైదరాబాదులో కారు కిరాయిలకు నడుపుతూ హైదరాబాదులోని నివాసం ఉంటున్నాడని గత 15 రోజుల క్రితం ఇంటికి వచ్చి వారం పది రోజుల్లో ఇంటికి వస్తానని చెప్పి మంగళవారం జరిగిన వాహన ప్రమాదంలో మృతి చెందినట్లు తెలిపారు మృతునికి గత రెండు సంవత్సరాల క్రితం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన మానస తో వివాహం జరిగిందని. ఇక్కడ ఉంటే పని దొరకడం లేదని హైదరాబాద్కు వెళ్లి తన సొంత వాహనాన్ని నడుపుకుంటూ జీవనం సాగిస్తూ మృత్యువాత పడ్డాడని తల్లి విమల రోదిస్తూ తెలిపింది మృతునికి ఇంకా సంతానం కాలేదు మృతుని తల్లి ఇందిరా క్రాంతి పథంలో పనిచేస్తోంది. సాయి కిరణ్ మృతితో భీమినిలో విషాద ఛాయలు అలుముకున్నాయి సాయికిరణ్ మృత్యువాత తెలిసిన అనంతరం చుట్టుపక్కల వ్యక్తులు తల్లి విమలను ఓదార్చడానికి వచ్చి రోదించారు పిల్లవాడు చాలా మంచివాడు అని ఎవరితో వివాదాలు లేకుండా కలివిడిగా ఉండే వ్యక్తి మృతి చెందడం బాధాకరమని తెలిపారు

# శీలం రాజ్ కుమార్ మృతితో నాకు ఎలాంటి సంబంధం లేదు




## -సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**మంథని,అక్టోబర్29 (మనంన్యూస్):** శీలం రాజేశ్వరి-దేవేందర్ ల కుమారుడు రాజ్ కుమార్ మృతితోతనకు ఎలాంటి సంబంధం లేదని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత సంవత్సరా మంథని లోని శ్రీపాదకాలనీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో శ్రీపాదకాలనీకి చెందిన హమాలి సోదరులకు రాజ్ కుమార్ కు మధ్య పాత కక్షలతో గొడవ పెట్టుకొని ఒకరి పై ఒకరు దాడులు చేసుకొని ఒకరి పై ఒకరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకున్నారని,దీనితో కొంత మంది పై కూడా కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అయితే రాజ్ కుమార్ ఆత్మ హత్య ప్రయత్నం చేయడంతో గత సంవత్సరా పాటు చికిత్స పొంది గత నెలలో మృతి చెందటం జరిగిందని పేర్కొన్నారు. హమాలిలకు రాజ్ కుమార్ కు మధ్య జరిగిన గొడవ విషయం లో నేను ఎక్కడ కూడా జోక్యం చేసుకోలేదని తెలిపారు. రాజ్ కుమార్ మృతి తర్వాత నాకు గిట్టని కొంత మంది ప్రోద్బలంతో నాపై ఆరోపణలు చేయడం సరికాదని తెలిపారు.రాజ్ కుమార్ మృతి తో ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని నాకు ఎటువంటి సంబంధం లేదని మీ ద్వారా ప్రజలకు తెలియచేస్తున్నాను. చట్టంపై,పోలీసులపై నాకు గౌరవం ఉందని, రాజ్ కుమార్ మృతి సంఘటనపై పూర్తి విచారణ జరుపాలని ఆయన కోరారు.

# అధికారం కోసం ఎన్నేళ్లైనా ఆశ చూపతనే ఉంటరు...

**- రాష్ట్రంలో అప్పులు చేసి ఢిల్లికీ మూటలు మోస్తాండ్లు..**

**- మన ఊరు...మన రాష్ట్ర పార్టీ అంటే బీఆర్ఎస్ పార్టీనే**

**- అధికార పార్టీ వదిలి వచ్చినోళ్లు చరిత్రలో నిలిచిపోతరు...**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్...**



**మంథనిఅక్టోబర్29 (మనంన్యూస్)**ప్రజలకు హమీల ఆశలు చూపి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం,పాలకులు ఇంకా ఎన్నేళ్లయినా గవే ఆశలు చూపుతారే తప్ప ఏ ఒక్కటి నెరవేర్చరని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథని పట్టణంలోని రాజగృహలో బుధవారం మంథని నియోజకవర్గంలోని మల్హర్ మండలం అన్నాన్పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాసర్ల రాజయ్య,మాజీ సైనికుడు భనోత్ రాజు కుమార్(డిల్లీరాజు), లావుడ్య రాణా సింగ్,ఇంజపూరి కుమార్ యాదవ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధరంసోత్ లక్ష్మణ్ నాయక్,నాంసాని కుమార్ యాదవ్, లావుడ్య రాజు,తోట్ల సమ్మయ్య,జంగ పెద్ద అయిలయ్య,తోట్ల ఓదెలు,భనోత్ సింగనాయక్,లావుడ్య తిరుపతి,గుగులోత్ చిన్న రాజు,లావుడ్య రవీందర్,గుగులోత్ రాజేష్,లావుడ్య శ్రీధర్, లావుడ్య తరుణ్,భూక్య రాజేష్,లావుడ్య సతీష్, లావుడ్య నరేష్,తొట్ల కుమార్ యాదవ్,బానోత్ తిరుపతి,లావుడ్య శ్రీనివాస్,సజ్జల శ్రీకాంత్, సజ్జల గణేష్,బూడిది రమేష్,అజ్మీరా శివాజీ, గుగులోతు ప్రశాంత్, భూక్యా శ్రీనివాస్, గుగులోత్ దేవేందర్,పెద్ద ఎత్తున సుమారు వంద మంది కాంగ్రెస్ పార్టీకి చెందినగ్రామశాఖ,యూత్ కాంగ్రెస్,సీనియర్ నాయకులు,బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 24నెలల కాలంలో కాంగ్రెస్ పనితీరును ప్రజలు అర్థం చేసుకుంటున్నారని అన్నారు.పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన కేసీఆర్ అప్పు చేసైనా పప్పు కూడు పెట్టిండని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అప్పులు చేసి ఢిల్లీకి మూటలు మోసుకుపోతుందని అన్నారు. ఇటీవలనే బీఆర్ఎస్ను వీడి కాంగ్రెస్లోకి చేరిన సింగిల్ విండో డైరెక్టర్ రాజబాబు సైతం తిరిగి బీఆర్ఎస్లోకి రావడం జరిగిందని,అయితే పాత వాళ్లు కొత్త వాళ్లను కలుపుకుని రావడం శుభసూచికమని,ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల్లో పాత వాతావరణం రావాలంటే, గ్రామ అభివృద్ధి కనబడాలంటే మన ఊరు పార్టీ,మన రాష్ట్ర పార్టీ బీఆర్ఎస్తోనే సాధ్యమన్నారు. ధన్వాడ గ్రామంలో ఇప్పటి వరకు ఒక్క ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేయించలేదని,వాళ్లు మాత్రం ఇండ్లు నిర్మించుకుంటారే కానీ పేదోడికి మాత్రం ఇళ్లు అవసరం లేదనే ఆలోచన దుద్దిళ్ల కుటుంబానిదన్నారు. మండలానికో ఇంటర్నేషనల్ స్కూల్ ఇస్తామని ముఖ్యమంత్రి హమీ ఇచ్చాడని,కానీ గత ప్రభుత్వంలో గొప్పగా నడిచిన గురుకుల నిర్వహణను గాలికి వదిలేశారని,కనీస వసతులు కూడా కల్పించడం లేదని ఆయన విమర్శించారు. అధికార పార్టీని వీడి ప్రతిపక్ష పార్టీలో చేరిన వారే చరిత్రలో నిలిచిపోతారని,ఆనాడు పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు వాడుకుని అధికారం పోయినంక వెళ్లిన వారి పేర్లను పింక్ బుక్ లో రాసుకున్నామన్నారు. కష్టకాలంలో వచ్చిన వాళ్లు గుర్తుండి పోతారని,అన్నాన్పల్లి వాసులు చరిత్రలో నిలుస్తారన్నారు. నియోజకవర్గంలో అత్యధిక శాతం ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీల్లో చైతన్యం వచ్చే వరకు వారి ఆకలి తీరే వరకు తన పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి వరి పంట నష్టం





**జన్నారం, అక్టోబర్ 29(మనం న్యూస్):** జన్నారం మండల కేంద్రం లో వుదయం నుండి కురుస్తున్న భారీ వర్షానికి వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది.ఆరుకాలం కష్ట పడి పంట చేతికి వచ్చిన సమయంలో ఈ వర్షాల వల్ల రైతులకు తీవ్ర నష్టం కలుగుతుంది అని చెప్ప వచ్చు.కొన్ని గ్రామాలలో వరి పంట కోతలు మొదలు పెట్టారు.ఇంక రెండు మూడు రోజులు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలుపడంతో రైతులు దిగులు చెందుతున్నారు.

# జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు

## అత్యధికంగా మంచిర్యాలలో 21 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

## ఎల్లంపల్లి ప్రాజెక్టు 13 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ అధికారుల హెచ్చరిక



**మంచిర్యాల ,అక్టోబర్ 29 (మనం ప్రతినిధి):** జిల్లావ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి బుధవారం ఉదయం నుండి మొదలైన వర్షం కొనసాగుతూనే ఉంది, ప్రజల రోజు వారి కార్యక్రమాలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. అత్యధికంగా మంచిర్యాలలో 21 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. కుందారంలో 16.5, జైపూర్ లో 16, వెలగనూరులో 14.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది, వచ్చే 24 గంటల పాటు ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద గేట్ల నుండి నీటిని దిగువకు విడుదల చేస్తున్న నేపథ్యంలో, మరోవైపు ఎల్లంపల్లి ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో గేట్లను ఎత్తి సుమారు రెండు లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నందున గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు ,రైతులు ,గొర్రెల కాపరులు, మత్స్యకారులు నదీ పరిసరాల్లోకి వెళ్ళవద్దని అప్రమత్తంగా ఉండాలని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు అధికారులు ప్రకటన జారీ చేశారు. జోరుగా కురుస్తున్న వర్షాలతో వరి, పత్తి పంట దెబ్బతినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నోటి కాడికి వచ్చిన పంట నీటిపాలైందని ఆవేదన పడుతున్నారు. సింగరేణి ఉపరితల గనులలోకి నీరు చేయడంతో బొగ్గు ఉత్పత్తికి విగాథం ఏర్పడింది.


# కొనసాగుతున్న హరినామ సంకీర్తన



**భీమిని, అక్టోబర్27(మనం న్యూస్):** భీమిని గ్రామాల్లో నీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆశ్మీర్ శుద్ధ పౌర్ణమి నుండి కార్తీక శుద్ధ పౌర్ణమి వరకు నగర సంకీర్తన కార్యక్రమాన్ని కథ 40 సంవత్సరాలుగా నిర్విరామంగా కొనసాగుతోంది ఆలయ పూజారి సంగతి రాజేశ్వరరావు శర్మ గారు ఆధ్వర్యంలో నగర సంకీర్తన కార్యక్రమం నిరాటంకంగా కొనసాగుతోంది.భక్తులు ఉదయం 4 గంటలకు ఆలయానికి చేరుకొని భజన కార్యక్రమం నిర్వహించి అంతరం భగవాన్ నామా స్మరణ చేస్తూ నగర సంకీర్తన చేసి నా తరువాత ఆలయంలో మంగళ హారతి మంత్రపుష్పం అంతరం రామనామ స్మరణ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తారు పౌర్ణమి రోజున ఆలయంలో దీపాలంకరణ వనబోజనం నిర్వహించడం జరుగుతుంది ఎప్పుడా 40ఏండ్ల క్రితం ప్రారంభమైన ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొనడం సనాతన ధర్మరక్షణ జరుగుతుందని పూజారి తెలిపారు ఈ కార్యక్రమంలో దయాకర్ రావు రవీందర్ చారి ఆనంద్ గౌడ్ పసులోటి రాజయ్య సంతోష్. తదితరులు పాల్గొన్నారు

# బెల్లంపల్లి లోకాల వర్షాలకు కూలిన ఇల్లు

**బెల్లంపల్లి, అక్టోబర్ 29, (మనం న్యూస్ ):** బెల్లంపల్లి పట్టణంలోని 31 వ వార్డులో బుధవారం కురుస్తున్న కాల వర్షానికి నిరుపేద కుటుంబమైన నాగమల్ల సోమయ్య ఇల్లు కూలిపోయింది. నిరుపేద కుటుంబమైన సోమయ్య రోడ్డున పడ్డారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని బాధితులు కోరారు.



# జనుగామ పోచమ్మ జాతరకు ఏర్పాట్లు

**కోటపల్లి, అక్టోబర్ 29,(మనం న్యూస్):** కోటపల్లి మండలంలోని జనుగామ గ్రామంలో పోచమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు జాతర తేదీలను ఆలయ కమిటీ సభ్యులు నిర్ణయించినట్లు తాజా మాజీ సర్పంచ్ గట్టు లక్ష్మన్ గౌడ్ తెలిపారు. నవంబర్ 5వ తేదీన గోదావరి స్నానం, 8వ తేదీన రతాలు పల్లకి ఊరేగింపు, 9వ తేదీన బోనాల పండుగ నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ తో పాటు, మహారాష్ట్ర నుండి కూడ భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయాలని కోరారు.




## సకల సదుపాయాల నడుమ విద్యార్థులకు నాణ్యమైన విద్య

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్,అక్టోబర్ 29 (మనం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాల నడుమ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, నాణ్యత సమన్వయకర్తలు చౌదరి, సత్యనారాయణమూర్తి లతో కలిసి మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో మౌలిక వసతుల కల్పన, సమస్యల పరిష్కారం, విద్యార్థుల అభ్యాసన ఫలితాలు, పరిపాలన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో అన్ని రకాల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో శిథిలావస్థలో, ఉపయోగానికి పనికిరాని పాత గదులను తొలగించి నూతన భవన నిర్మాణం ప్రతిపాదనలను సిద్ధం చేయాలని, విద్యుత్ కనెక్షన్ లోపాలను పరిష్కరించేందుకు సంబంధిత విభాగానికి తెలియజేయాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు సక్రమంగా ఉండేలా చూడాలని, విద్యార్థుల భద్రత దృష్ట్యా ప్రహరీగోడ లేని పాఠశాలలకు నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా పర్యవేక్షించాలని, మధ్యాహ్న భోజన వంట గదులలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా మండల విద్యాధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఎ. ఎక్స్. ఎల్., ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రాజెక్టు లో నమోదైన పాఠశాలలలో సమర్థవంతంగా అమలు చేయాలని, ఉపాధ్యాయులు తమ ఆపార్ గుర్తింపు కార్డులను తక్షణమే తీసుకోవాలని, ప్రతి ఉపాధ్యాయుడు ప్రతిరోజు క్షేత్రస్థాయి సందర్శన చేసి కార్యకలాపాలను పరిశీలించాలని, విద్యార్థులలో మౌలిక నైపుణ్యాలు, అభ్యాసన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల ప్రవర్తనపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ మంచి ప్రవర్తన అలవాటు చేయడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో వ్యవహరించాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశాలు నెలకు ఒకసారి నిర్వహించాలని, ప్రతి సబ్జెక్టులో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు వ్యూహాత్మక పథకాలు రూపొందించాలని తెలిపారు. విద్యార్థులు గత సంవత్సరం ప్రశ్నాపత్రాలను అభ్యాసం చేయడం ద్వారా పరీక్ష సిద్ధతను మెరుగుపరచాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో ఫిజిక్స్ వాలా ఖాన్ అకాడమీ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో అందిస్తున్న బోధన తీరును పర్యవేక్షించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించాలని తెలిపారు. భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అవసరమైన సౌకర్యాలు కల్పించి వారి సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా కమిషన్ చైర్మన్ అడ్రస్ ఎక్కడ...?




**మొదటి పేజీ తరువాయి...**

పేద మధ్యతరగతి కుటుంబీకులే ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులుగా వెళుతున్న తరుణంలో వారిపై జరుగుతున్న అఘాయిత్యాలను అదమచిపోతున్న ప్రభుత్వ యంత్రాంగం ఒక వైపు నాయకులు మరోవైపు ప్రజా ప్రతినిధులు అధికారులు మైకులమట్టుకే మాటలకే పరిమితం కావడంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినిలపై ఇంత అఘాయిత్యాలు జరుగుతున్నాయి. పేద విద్యార్థులపై ఎందుకు ఈ చులకన అంటూ ప్రజానీకం వైపు దుమ్మెత్తి పోస్తున్న పరిస్థితి పై "మనం"ప్రత్యేక కథనం.. వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో దారుణమైన ఘటన చోటు చేసుకున్న దుస్థితిపై రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించింది.. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఒక అటెండర్ విద్యార్థినులపై లైంగిక వేధింపులు కాకుండా మూత్రశాలల్లో సీసీ కెమెరాలు అమర్చి వికృత చేష్టలు చేస్తున్న దుస్థితి బయటికి పొక్కడం రాష్ట్రంలో యావత్ మహిళ లోకం తలదించుకునే పరిస్థితి దాపురించింది. ఇంత ఉదాంతం జరుగుతున్న అటెండర్ పై చర్య తీసుకోలేని ప్రధానోపాధ్యాయురాలు పై స్థాయి ఉద్యోగస్తులు ఎందుకు నిమ్మకుండిపోయారో అర్థం కాని పరిస్థితి. ఇది అంతా ఒకవైపు అయితే ఇంత ఉదాంతం జరిగినప్పటికిని సాక్షాత్తు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ తన గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరం లో సంఘటన జరిగినప్పటికీ ఇప్పటివరకు సందర్శించకపోగా కనీసం కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఒక మహిళ అయి ఉండి కూడా సంఘటన స్థలానికి సందర్శించ లేకపోయిందని పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.. పేపర్ల మట్టుకే సస్పెన్షన్ ఆర్డర్లు పోలీస్ కేసులు చర్యలు తీసుకుంటున్నామంటూ లేఖల ద్వారా ప్రెస్ నోట్ ల ద్వారా చర్యలు చేపడుతున్నప్పటికీ సంఘటన స్థలానికి ఎందుకు సందర్శించలేకపోతున్నారన్నదే ఆశ్చర్యం కలిగిస్తుంది. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ స్థానికురాలై ఉండి ఎక్కడో కార్పొరేట్ పాఠశాలల్లో విద్యార్థులకు అన్యాయం జరుగుతే ఊరుకునే పరిస్థితి లేదంటూ టీవీలలో పేపర్లలో ప్రచారాలకే పరిమితమైన మహిళా కమిషన్ చైర్మన్ నేడు నీ ఇలాకాలోని మీ ఇంటికి మూడు కిలోమీటర్ల దూరంలోనే ప్రభుత్వ పాఠశాల తోటి మహిళా విద్యార్థులకు ఇంత అన్యాయం జరిగితే విద్యార్థులకు భరోసా కల్పించేందుకే కనీసం సందర్శించేందుకైనా సమయం లేకపోయిందా అంటూ విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే జిల్లా కలెక్టర్ ఒక మహిళగా జిల్లా వ్యాప్తంగా ఎన్నో అంగన్వాడి పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శిస్తూ విద్యార్థులతో పాఠాలు చెబుతూ ఆటపాటలతో చేతుల మైకులతో ఎన్నో ఆకర్షింప బడినటువంటి ఒక మహిళా కలెక్టర్ ఇంత అగాయిత్యం జరిగిన పాఠశాలను సందర్శించకపోవడం బాధాకరం.. ఇది ఇలా ఉంటే ఇకపోతే మంత్రులుగా ఎమ్మెల్యేలుగా చెప్పుకుంటూ పోతున్నటువంటి నాయకులు ఇంత అఘాయిత్యం జరిగితే పాఠశాలలో చదివిస్తున్నటువంటి పేద తల్లిదండ్రులను పలకరించి భరోసా కల్పించి వలసిన బాధ్యత మీకు లేదా అంటూ ప్రశ్నిస్తున్న ప్రజలు.... జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల మీకు అంత ప్రాముఖ్యమైతే మధ్య పేద తరగతి మీద కుటుంబాలైన విద్యార్థులకు రాష్ట్రంలో ఇంత అవమానం జరిగితే మీకు జ్ఞానోదయం కావడం లేదా అంటూ జనం ఆడిపోసుకుంటుంది.. మరోవైపు ఇంత అఘాయిత్యానికి పాల్పడిన అటెండర్ తో పాటు అధికార సిబ్బంది పై పూర్తి వివరణ చేపట్టాలని ప్రతిపక్షాలు సంఘటన స్థలానికి వెళితే పోలీసులతో అడ్డుకుంటున్నారంటూ ప్రతిపక్ష నాయకులు కూడా ఆగ్రహావేశాల గురికావడం ఒక వంతుకు బాధాకరం. రాష్ట్రవ్యాప్తంగా ఒక ప్రభుత్వ పాఠశాలలో ఇంత అఘాయిత్యాలు జరుగుతున్నప్పటికీ గోప్యంగా ఉంచడం ఒకవైపు అయితే బయటకు వచ్చిన తర్వాత హుటాహుటిన అరెస్టుల పర్వాలు సస్పెన్షన్లు జరగడం తాత్కాలిక చర్యగానే కనిపిస్తుంది. కానీ మానవత దక్పథంతో మహిళా కమిషన్ చైర్మన్ కానీ మహిళా కలెక్టర్ కానీ మంత్రులు ఎమ్మెల్యేలు కానీ ప్రభుత్వంలో పని చేస్తూ ప్రభుత్వ పాఠశాలను సందర్శించకపోవడం బాధాకరం అంటున్నారు.... 2000 సంవత్సరంలో కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలో ఓ ప్రైవేటు పాఠశాలలోని విద్యార్థులతో కూడుకున్న బస్సు బావిలో పడిన సందర్భంలో ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విషయం తెలుసుకున్న వ్యవధిలోనే హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మానవతా దక్పథంతో బాధిత కుటుంబాలను పరామర్శించి ఆదుకున్న పరిస్థితి గుర్తు చేయవలసి వస్తుంది... కనీసం ఆ మానవత్వం ఈ ప్రభుత్వ ప్రజా ప్రతినిధులకు అధికార యంత్రాంగానికి కనిపించకపోవడంపై విచారం వ్యక్తం చేస్తున్నారు... ఏదేమైనప్పటికిని పత్రికలలో టీవీలలో ఉన్నత స్థాయి వర్గాల్లో గొప్ప అని కనిపించే ప్రజాప్రతినిధుల అధికారుల వ్యవస్థ ఇలాంటి దుర్ఘటనలు జరిగిన సంఘటన స్థలానికి వెళ్లి భరోసా కల్పిస్తే బాగుంటుందని గ్రామాల ప్రజలు అనుకుంటున్నారు.



## తల్లి బైక్ కోనివ్వలేదని.. యువకుడి బలవన్మరణం



**కాసిపేట, అక్టోబర్ 29(మనంన్యూస్):** నాన్న కోపం చేశారని, అమ్మ మందలించిందని, ఫోన్ చూడనివ్వడం లేదని, బైక్ కోనివ్వలేదని, పరీక్షల్లో తప్పామని, ఎంతో భవిష్యత్ వున్న యువకులు ప్రాణాలు తీసుకుంటున్న దురదృష్ట సంఘటనలు సమాజాన్ని కలిచివేసేవి.అలాంటిదే కాసిపేట మండలంలో చోటు చేసుకుంది.దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి మద్దిమాడ గ్రామానికి చెందిన ఆదే సాయి కుమార్ (20సం) అనే యువకుడు, తల్లి మోటర్ సైకిల్ కోనివ్వలేదని బలవన్మరణానికి ఒడిగట్టిన సంఘటన స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానిక ఎస్సై గంగారామ్ తెలియచేసిన వివరాలు ఇలా వున్నాయి.గ్రామంలో తన తల్లి గంగు బాయి, కుమారుడు సాయి కుమార్ (మృతుడు) తో కలిసి వుంటున్నారు.సాయి కుమార్ స్థానిక మెకానికల్ షాప్ లో పని చేస్తున్నాడు. తనకు బైక్ కొనివ్వాలని తల్లి పై ఒత్తిడి చేస్తుండేవాడు. మంగళవారం సాయంత్రం సైతం సాయి మద్యం సేవించి ఇంటికి వచ్చి తల్లిని మోటర్ సైకిల్ కొనివ్వాలని అడగడం, ఆమె కుదరదని చెప్పడం తో తన గదిలోకి వెళ్లి సాయి తలుపులు వేసుకున్నారు. బుధవారం ఉదయం గంగుబాయి కిటికీ లో నుండి సాయి గదిలోకి చూడగా, తన కొడుకు ఉరి వేసుకుని వున్న దృశ్యం చూసి బోరుమంటూ కేకలు వేసింది.పక్కవాళ్లు వచ్చి తలుపు తీసి సాయి కుమార్ ని పరీక్షించగా అప్పటికే మృతి చెంది ఉన్నట్లు నిర్ధారించారు. మృతుడి తల్లి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టునట్టు ఎస్సై గంగారామ్ తెలియచేశారు. కాని సాయి కుమార్ ను సర్వస్వంగా, తన మీదే బతుకు ఆశలు పెట్టుకున్న గంగుబాయి గుండెలు పగిలేలా ఏడుస్తున్న దృశ్యం అక్కడున్న వారిని కలిచి వేసింది.

# జీజీహెచ్‌లో ఉచిత హోమియో వైద్య శిబిరం




**మంచిర్యాల, అక్టోబర్ 29 (మనం న్యూస్):** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)లో ప్రభుత్వ ఆయుస్ వైద్య విభాగం ఆధ్వర్యంలో వయోమిత్ర (వయోవృద్ధుల ఆరోగ్య సమస్యలపై) ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానికి వచ్చిన 256 మందికి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం నర్సింగ్ కళాశాలలోని విద్యార్థినులకు హోమియోపతి వైద్యం గురించి, యోగా ప్రాముఖ్యత, యోగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు భీష్మ, వేదవ్యాస్, శ్రీధర్, మోహన్ లాల్, దుర్గా ప్రసాద్, స్పందన, శ్రీదేవి, వెంకటేశ్వర్ రావు, సతీష్, యోగా శిక్షకులు, ఆయుష్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# మంథని విశ్వవిందు పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా గోపాష్టమి వేడుకలు



**మంథనిఅక్టోబర్29 (మనంన్యూస్):** గోపాష్టమి సందర్భంగా మంథని విశ్వహిందూ పరిషత్ ప్రఖండ ఆధ్వర్యంలో గోపాష్టమి వేడుకలు నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు మొదటిసారిగా చెప్పులు లేకుండా గో సంరక్షణకు వెళ్ళాడనీ,ఆ రోజున తల్లి యశోద శ్రీకృష్ణుని చేతికి సంకల్ప దారాన్ని కట్టి కర్రలు,నల్ల కమలం సమర్పించి గోసంరక్షణ కోసం అడవికి పంపింది.ఆ రోజు నుండే శ్రీకృష్ణుడిని గోపాల్ అని పిలుస్తారు.అయితే అలా శ్రీకృష్ణుడు వెళ్లిన రోజున కార్తీక శుక్లపక్ష అష్టమి తిథి ఉంది.అప్పటి నుంచి ఈ తిథిని గోపాష్టమి అంటారు.కార్తీక శుక్లపక్ష పాడ్యమి నుండి సప్తమి తిథి వరకు గోవర్ధన పర్వతానికి శ్రీకృష్ణుడు, గోరక్షకులు పూజ నిర్వహించారు. వాస్తవానికి భారతీయ సంస్కృతి అనేది గోసంస్కృతి యొక్క స్వరూపం.హైందవ సంస్కృతిలో జరుపుకునే ప్రతి పండుగలలో గోవులను స్మరించుకుంటాం. గోమాతగా పూజిస్తూ గోవుకు ప్రత్యేక ప్రాముఖ్యతను ఇస్తాం. ఇటువంటి గోమాతలకు శ్రీకృష్ణ పరమాత్ముడు కాపరిగా ఉన్నాడు. అయితే శ్రీకృష్ణుడి తొలిసారిగా గోవులను సంరక్షించేందుకు చెప్పులు లేకుండా వెళ్లిన కొలిచే మహా పర్వములలో గోపాష్టం ఒకటి.ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత జిల్లా కన్వీనర్ అడిగొప్పుల రాజు,జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్తా,మంథని ప్రఖండ బాధ్యులు ఉపాధ్యక్షులు రావుల సతీష్,బోట్ల ఆంజనేయులు,ప్రఖండ కార్యదర్శి బత్తుల సత్యనారాయణ, సత్సంగ్ ప్రముఖ మేడగొని రాజమౌళి గౌడ్, మందిర్ మట్ ప్రముఖ కొమరవెల్లి హరీష్, కనుకుంట్ల స్వామి, గర్రెపల్లి వెంకటేశ్వర్లు, బొడ్డు వెంకటేశ్వర్లు,బండి మహేష్,నాంపల్లి సతీష్, ఎరుకల పోచం, రావికంటి రేణుక, కొమరవెల్లి అన్నపూర్ణ, ఎల్లంకి హరి ప్రసాద్, భక్తులు,హిందూ బంధువులు ,పరిషత్ బాధ్యులు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చేతికి అందిన పంట నీళ్ల పాలు... రైతుల కళ్ళల్లో కన్నీరు



**శంకరపట్నం అక్టోబర్ 29 (మనం న్యూస్) :** అకాల వర్షాల కారణంగా కాయా కష్టం చేసి చేతికి వచ్చిన పంట అకాల వర్షంతో ఐకెపి సెంటర్లలో తడిసి ముద్దబడంతో రైతు కన్నీరు మున్నీరు అవుతున్నారు, తెలంగాణలో తుఫాను ప్రభావంతో వర్షాలు కురుస్తుండటంతో ఏమి చేయలేక గోడున విలపిస్తున్నారు, ఎంతో అప్పుచేసి పండించిన పంట నీట ముందుగాడం బాధాకరం అని రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు తమ పండించిన పంట కుప్పలపై కవర్లు కప్పి కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు.

# సమయపాలన పాటించని ఏఎస్‌డబ్ల్యూఓ అధికారులు, సిబ్బంది



**ఏఎస్ డబ్ల్యుఓ కార్యాలయంలో ఖాళీ కుర్చీలే దర్శనం...**

**అటెండర్ సైతం విధులకు ఆలస్యంగానే హాజరు...**

**మంథనిఅక్టోబర్29 (మనంన్యూస్):** ప్రభుత్వ ఉన్నత అధికారుల నిర్లక్ష్యం మూలంగా మంథని ఏఎస్.డబ్ల్యూఓ కార్యాలయం అధికారులు,సిబ్బంది కానరావడంలేదని వివిధ హాస్టల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎఎస్.డబ్ల్యూఓ ప్రభుత్వ అధికారులు, సిబ్బంది సమయానికి విధులకు రావలసి ఉన్నప్పటికిని ప్రతిరోజు కార్యాలయాలకు ఆలస్యంగా హాజరవుతున్నారని స్థానికుల ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఆఫీస్ తాళాలు తీసే అటెండర్ నుండి ప్రభుత్వ జీతం తీసుకునే అధికారుల వరకు ఏ ఒక్కరు కూడా సమయపాలన పాటించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపణలున్నాయి. మంథనిలోని ఏఎస్ డబ్ల్యూఓ కార్యాలయంతో పాటు కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఇంచార్జీ ఉద్యోగులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు ఉదయం11గంటలు దాటిన కూడా కార్యాలయాలకు చేరుకోవడం లేదనే విమర్శలున్నాయి. అంతేకాకుండా మంథని ఏఎస్.డబ్ల్యూఓ కార్యాలయంలో అధికారులు ఏ ఒక్క రోజు కూడా ఆఫీస్ కు రావడం లేదని,ఆఫీసులో పనిచేసే అటెండర్ సైతం రోజు ఆలస్యంగానే ఆఫీస్ కు హాజరవుతున్నారనే ఆరోపణలు బహటంగా వినిపిస్తున్నాయి. ఏఎస్.డబ్ల్యూఓ కార్యాలయంలో ఎల్లప్పుడూ ఖాళీ కుర్చిలే దర్శనం ఇస్తుంటాయనీ పలువురు ఆరోపిస్తున్నారు.ఏఎస్ డబ్ల్యూ ఓ కార్యాలయం తీసినప్పటికీ సిబ్బంది ఆఫీసులో కానరాకపోవడంతో ఆఫీసు ఆవరణ మొత్తం నిశ్శబ్దంగా మారిపోయింది అనడంలో సందేహం లేదు.మంథనిలో ప్రజలు వివిధ పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వస్తుంటారు.కాగా కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు రోజు11 గంటలు దాటిన కార్యాలయానికి రాకపోవడంతో పని నిమిత్తం వచ్చిన ప్రజలు ఎదురు చూస్తున్నారు. పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీ కుర్చీలే కనబడుతుంటాయనీ, ప్రజల ఆరోపణలున్నాయి. సెలవు పెట్టినప్పటికిని మరసటి రోజు వచ్చి అటెండెన్స్ వేసుకునే కార్యాలయాలు సైతం మంథనిలో లేకపోలేదనీ కొంతమంది ఉద్యోగుల నుండి గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇన్చార్జిల పాలన యంత్రాంగం పనితీరుతో మంథనిలో అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయని ప్రజల ఆరోపణలు ఉన్నాయి. ఏఎస్ డబ్ల్యూ ఓ కార్యాలయంలో గత కొన్ని రోజులుగా ఖాళీ కుర్చీలే దర్శనమిస్తున్నాయంటే ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి మంథని ప్రభుత్వ అధికారుల పనితీరుపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని మంథని ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ కార్యాలయల సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలి..₹డివైఎఫ్ఐ అధ్యక్షులు గొర్రెంకల.సురేష్ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రభుత్వశాఖ అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుందని, ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన పాటించనీ ఉద్యోగులను గుర్తించి చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులుగొర్రెంకల. సురేష్ కోరారు.మంథని ఏఎస్.డబ్ల్యూఓ అధికారి చుట్టూపు చూపుగా వచ్చి పోవడంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇటు అధికారి రాక,అటు సిబ్బంది కార్యాలయంలో లేక స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ఎఎస్.డబ్ల్యు ఓ కార్యాలయంను ప్రక్షాళన చేయాలని ఆయన అధికారులను కోరారు.

# పోచమ్మ వాడలో డ్రైనేజీలో చెత్త తీయక ప్రజలకు ఇబ్బందులు


**....రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు పిల్లి. సత్యనారాయణ..**



**మంథని,అక్టోబర్29 (మనంన్యూస్):**మంథని పట్టణంలోనిపోచమ్మవాడలో కాలువలలోని చెత్తాచెదారం తీయడం లేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి. సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంథని మున్సిపాలిటీ అధికారులు పోచమ్మ వాడలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టకున్నప్పటికీ తాను 20 మీటర్ల మేర డ్రైనేజీని నిర్మించానని ఆయన పేర్కొన్నారు.అధికారులు డ్రైనేజీ నిర్మాణం చేపట్టకపోయినా సరే కానీ డ్రైనేజీలోని చెత్త చెదారం తీయకపోవడం బాధాకరమన్నారు. ప్రజలకు ఉపయోగ పడే డ్రైనేజీ తన స్వంత ఖర్చులతో కట్టించినప్పటికీ మున్సిపాలిటీ సిబ్బంది డ్రైనేజీ లోని చెత్తాచెదారం ఎందుకు తీయడం లేదో వార్డు ప్రజలకు తెలపాలన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీరు నిలిచిపోయి చెత్తాచెదారం కుళ్లిపోయి ఇప్పటికే ప్రజలకు విషజ్వరాలు ప్రబలుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులకు పలుమార్లు చెప్పినప్పటికీ డ్రైనేజీలోని చెత్తచెదారం తీయకపోవడంతో తానే డ్రైనేజీలోని చెత్తాచెదారం తీసేశానన్నారు. అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకుపోయిన ఈ సమస్యను తీర్చడం లేదని,దీంతో ప్రజలు అనారోగ్యానికి గురై రోగాల బారిన పడుతున్నారని ఆయన అన్నారు.ఇప్పటికే వర్షాలు పడుతుండడంతో ప్రజలు సీజనల్ వ్యాధులతో బాధపడుతూ గోదావరిఖని,కరీంనగర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు స్పందించి పోచమ్మ వాడలోని డ్రైనేజీలలో పూర్తిస్థాయిలో చెత్తాచెదారం తీసివేయాలని ఆయన కోరారు.

# తెలంగాణ రాష్ట్ర మినిమం వెజ్ బోర్డ్ చైర్మన్ కుమారుని వివాహానికి హాజరైన బెల్లంపల్లి నాయకులు

**బెల్లంపల్లి, అక్టోబర్ 29, (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మినిమం ఏజ్ బోర్డ్ చైర్మన్ ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రెటరీ బుధవారం మాజీ కేంద్రమంత్రి గోడ జనార్ధన్ , మాజీ ఎమ్మెల్యే సంజీవరావు, బెల్లంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ మత్త మారి సూరిబాబు, టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నా తారి స్వామి, ఓబీసీ కో చైర్మన్ బండి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్.ఎఫ్.బి.ఎస్ పథకం ద్వారా వితంతువులకు 20వేల ఆర్థిక సహాయం

**– తహసిల్దార్ శ్రీనివాసరావు దేశ్ పాండే**

**హాజీపూర్ అక్టోబర్ 29,(మనం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం వితంతువుల కోసం ప్రవేశపెట్టిన జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్.ఎఫ్.బి.ఎస్) ద్వారా వితంతు మహిళలకు 20వేల ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని బుధవారం హాజీపూర్ మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే ఒక ప్రకటన తెలిపారు .ఈ పథకం ద్వారా, కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణిస్తే, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న 18-59 ఏళ్ల మధ్య వయస్సు గల వితంతువులకు రూ.20 వేల ఆర్థిక సహాయం అందుతుంది. 2017 ఏప్రిల్ 12 నుండి అమలులో ఉన్న ఈ పథకానికి సంబంధించిన దరఖాస్తులను మండల రెవెన్యూ కార్యాలయాల్లో అందించి, అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలి. ఈ దరఖాస్తుకు వయస్సు, మరణ ధృవీకరణ పత్రాలు, ఆధార్, ఆదాయం, రేషన్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు జత చేయాల్సి ఉంటుందని, అర్హులైన మహిళలు ఇట్టి అవకాశం సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారు.

# వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్యగారు.**



**బెల్లంపల్లి, అక్టోబర్ 29, (మనం న్యూస్ ):** మోంథా తుఫాన్ వల్ల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపట్ల నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య కోరారు. పురాతన ఇళ్లలో ఉన్నవారు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు. వాగులు, చెరువులు, లోతట్టు ప్రాంతాలు,కల్వర్టులు వంటి ప్రాంతాలకు ప్రజలు వెళ్ళకూడదు అని సూచించారు. అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి ప్రజలు బయటికి రాకూడదని,ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని కోరారు.రైతులు పొలాలలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి. విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ తడిచిన చేతులతో తాకకకూడదు. నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్ళరాదు.

# క్షేత్ర ప్రదర్శన ఫీల్డ్ విజిట్‌లో పాల్గొన్న కంపెనీ ప్రతినిధులు,రైతులు

**మంథని,అక్టోబర్29 (మనంన్యూస్):** మంథని డివిజన్ జీనేక్స్ సీడ్స్ డిస్ట్రిబ్యూటర్ అన్నదాత ఫర్టిలైజర్ అండ్ సీడ్స్ ఆధ్వర్యంలో బుధవారం మంథని నియోజకవర్గం లోని తాడిచెర్ల గ్రామంలో క్షేత్ర ప్రదర్శన(ఫీల్ విజిట్)కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతు రాగం రమేష్ పొలంలో జీనేక్స్ సీడ్స్ అయన్-2025 వడ్ల రకం పంటను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జీనేక్స్ కంపెనీ ప్రతినిధులు పంట ఎదుగుదలను సమీక్షించారు.రైతు రాగం రమేష్ మాట్లాడుతూ మంథని అన్నదాత ఫర్టిలైజర్ అండ్ సీడ్స్ వద్ద నుండి జీనేక్స్ అయన్-2025 విత్తనాలు కొనుగోలు చేశామన్నారు. నా పొలంలో ఎలాంటి తెగుళ్లు,రోగాలు కనిపించలేదనీ,మోగి పురుగు కూడా రాలేదన్నారు.ప్రస్తుతం పంటను చూస్తే సుమారు 35 క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందిని తెలిపారు.అలాగే రాబోయే పంట సీజన్లో జీనేక్స్ సీడ్స్ రాజా వేరైటీ విత్తనాలను వాడతానని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో కంపెనీ డిస్ట్రిబ్యూటర్ రాము, కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



## ఇంటర్న్ షిప్ చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేత

### గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాలలో ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ఇంటర్న్ షిప్ పూర్తి చేసిన 10 మంది విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేసిన ఐపిపిబి సీనియర్ మేనేజర్



**పెద్దపల్లి అక్టోబర్ 29,(మనం న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాలలో ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ 45 రోజుల ఇంటర్న్ షిప్ పూర్తి చేసిన విద్యార్థులకు బుధవారం ముఖ్యఅతిథిగా హాజరైన ఐపిపిబి సీనియర్ మేనేజర్ రాజేష్,మేనేజర్ మోహన్ సర్టిఫికెట్స్ ని అందజేశారు.ఈ సందర్భంగా ఐపిపిబి సీనియర్ మేనేజర్ రాజేష్,మేనేజర్ మోహన్ మాట్లాడుతూ గాయత్రి కళాశాల నుండి 10 మంది విద్యార్థినీ,విద్యార్థులు బ్యాంకు సేవలు,డిజిటల్ బ్యాంకింగ్ సేవలు, ఫైనాన్షియల్ ఇంక్లూషన్, కస్టమర్ సర్వీస్ తదితర అంశాలపై ప్రయోగిక అనుభవాన్ని పొందారన్నారు.ఈ సందర్భంగా సీనియర్ బ్యాంక్ మేనేజర్ రాజేష్ విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించి,రూరల్ బ్యాంకింగ్ రంగంలో ఉన్న అవకాశాలను వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలాంటి అవకాశాలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదులుగా నిలుస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ఇంటర్న్ షిప్ పూర్తి చేసిన విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

## మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మానేరు డ్యాం గేట్లు తెరిచినందున ఓదెల మండల మానేరు నది పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.....

### పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్

**ఓదెల అక్టోబర్ 29,(మనం న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం మానేరు నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ అన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ అక్టోబర్ 29 బుధవారం మధ్యాహ్నం 12 గంటలకి స్పిల్వే వరద గేట్లు ఎత్తి 4000 క్యూసెక్కుల నీటిని దిగువకు లోయర్ మానేరు డ్యాం కరీంనగర్ గేట్లు తెరుస్తున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలపడంతో ఓదెల మానేరు నది పరివాహక ప్రాంతలను సందర్శించి ప్రజల అప్రమత్తంగా ఉండాలని తెలిపామన్నారు.లోయర్ మానేరు డ్యామ్ ఎగువ ప్రాంతాలలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు,మిడ్ మానేర్ రిజర్వాయర్ నుండి వస్తున్న వరద డ్యామ్ లోకి వచ్చి చేరుతుంది.దీనితో ప్రాజెక్టు నీటి మట్టం క్రమంగా పెరుగుతుందని అక్టోబర్ 29 మధ్యాహ్నం 12:00 గంటలకి స్పిల్వే వరద గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదలడం వల్ల ప్రాజెక్టు దిగువన ఉన్న మానేరు నది పరివాహక గ్రామాలైన గుంపుల గ్రామం శ్రీ రామభద్ర దేవాలయం దర్శనం కోసం వచ్చే భక్తులు,గుంపుల, ఇందుర్తి,బాయమ్మపల్లి,రూప్ నారాయణపేట, పొత్కపల్లి,మడక,కనగర్తి,కేశవపూర్,గుండ్లపల్లి గ్రామాల ప్రజలు,రైతులు,రైతు కూలీలు,పశువుల కాపరులు, చేపలు పట్టేవారు లోతట్టు ప్రాంతాల వారు మానేరునదిని దాటే ప్రయత్నం చేయవద్దని అప్రమత్తంగా ఉండాలన్నారు.మండలంలో ఎలాంటి ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.



## డిసెంబర్ 31 వరకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు గడువు పొడిగింపు

### జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి జే.రంగారెడ్డి

**పెద్దపల్లి అక్టోబర్ 29 (మనం ప్రతినిధి):** 2025-26 విద్యా సంవత్సరంలో పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ ల దరఖాస్తు గడువు డిసెంబర్ 31 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి జే.రంగారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న అర్హులైన మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలల్లోనీ విద్యార్థిని, విద్యార్థులు అందరూ వారి అర్హతలను బట్టి ఉపకార వేతనాలను https://telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ లో డిసెంబర్ 31 , 2025 లోపు ఫ్రెష్, రెన్యూవల్ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా ఆయా కళాశాల ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి జే.రంగారెడ్డి ఆ ప్రకటనలో కోరారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎంపిడిఓలు



**జగిత్యాల అక్టోబర్ 29(మనం న్యూస్):** గ్రూప్ -1 నియామకాల లో భాగంగా ఎన్నికై జగిత్యాల జిల్లాకు కేటాయించిన ఎంపిడిఓలు బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు, ఈ నేపథ్యంలో నూతన ఎంపిడివో లను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా నూతన ఎంపిడివో లకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అర్హులైన ప్రజలకు చేరవేస్తూ అంకితభావంతో విధులను బాధ్యతగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో గౌతమ్ రెడ్డి, జెడ్పి డిప్యూటీ సీఈవో నరేష్, డిపివో మదన్ మోహన్, పాల్గొన్నారు.

## మొంతా, తుపాను ప్రభావంతో, మార్కెటింగ్, కొనుగోలు కేంద్రాల్లో సంబంధిత అధికారులు అప్రమత్తంలో ఉండాలి



### రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,

**చిగురుమామిడి: అక్టోబర్ 29 (మనం న్యూస్):** మొంథా తుఫాను ప్రభావం తో కురుస్తున్న భారీ వర్షాలతో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం,సూచించారు. రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డీఆర్డీఓ సంబందిత శాఖల అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరి ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని తెలిపారు.. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా అధికారులు పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని అధికారులను ఆదేశించారు.తడిసిన ధాన్యం పాడవకుండా రైతులు వ్యవసాయ అధికారులు సూచించే పద్ధతులు పాటించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## మాజీమంత్రి ఈటలతో ముదిరాజుల భేటీ



### ముదిరాజులు రాజకీయ చైతన్య కోసం బాధ్యత వహించండి, ఈటల

**చిగురుమామిడి: అక్టోబర్ 29 (మనం న్యూస్):** ముదిరాజులు రాజకీయ చైతన్య కోసం బాధ్యత వహించాలని ముదిరాజులకు మాజీ మంత్రి, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ పిలుపునిచ్చారు, బుధవారం కరీంనగర్ జిల్లా తెలంగాణ ముదిరాజ్ మహాసభ నూతన కార్యవర్గం, అలాగే తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులుగా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన, మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,ఎంపికైన సందర్భంగా, కార్యవర్గ సభ్యులతో కలిసి మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ను షామీర్పేటలోని తన స్వగృహంలో భేటీ అయ్యారు, రానున్న రోజుల్లో, ముదిరాజుల భవిష్యత్ కార్య చరణ పై సుదీర్ఘంగా చర్చించారు, ముదిరాజుల రాజకీయ బలోపేతం కోసం, ముదిరాజు సమాజం కోసం తెలంగాణ ఉద్యమంలో ముదిరాజులు చూపిన తెగువను తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో విశేష పాత్ర పోషించారని ఈటల పేర్కొన్నారు , అదే స్ఫూర్తితో ముదిరాజులకు తగిన రాజకీయ లబ్ధి కోసం పోరాటాలు వహించాలని చెప్పారు ముదిరాజులు అధిక జనాభా ఉండి కూడా జనాభా ప్రతిపాదికకు అనుకూలంగా రాజకీయ ప్రాతినిధ్యం లేదని చెప్పారు, రాబోయే స్థానిక ఎన్నికల్లో ముదిరాజ్ నాయకులు సమన్వయంతో సమిష్టిగా పనిచేయాలని తెలంగాణ ముదిరాజ్ సమాజానికి రాజకీయ వాన్నె తీసుకురావటంలో కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు గీకురు రవీందర్ తో పాటు తో పాటు కార్యవర్గ సభ్యుల్ని శాలువాలు కప్పిఘనంగా సన్మానించారు, ఈటలను కలిసిన వారిలో, ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి పండుగ నాగరాజు, ముదిరాజ్ గౌరవాధ్యక్షులు కొలసాని నరసయ్య ముదిరాజ్, ఉప అధ్యక్షులు బండారి నరేందర్ ముదిరాజ్, జెట్టి బాలయ్య ముదిరాజ్, అధ్యయన వేదిక కమిటీ అధ్యక్షుడు బండారి భూమేష్ ముదిరాజ్, యువత అధ్యక్షుడు రెడ్డి సురేష్ ముదిరాజ్, కోశాధికారి గొంటుక శంకర్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి కుంభ మల్లయ్య, ముద్ర వేణు కుమారస్వామి ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు,



## రైతన్నను ముంచెత్తిన... మొంథా..



- కురుస్తున్న వర్షాలు.. బెంబేలెత్తుతున్న రైతన్నలు
- వరి కోతలు మొదలైన ప్రారంభం కానీ కొనుగోలు కేంద్రాలు

**గంగాధర, అక్టోబర్ 29, (మనం న్యూస్) :** ఆరుగాలం కష్టపడ్డ అన్నదాతకు మొంథా తుఫాన్ రూపంలో నష్టం వాటిల్లే పరిస్థితి నెలకొంది. మొంథా తుఫాన్ రైతన్నలను కష్టాల్లోకి నెట్టింది. తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు రైతులు బెంబేలెత్తుతున్నారు. గంగాధర మండలంలో బుధవారం ఉదయం నుండి వర్షాలు కురుస్తుండడంతో రైతన్నలు ఆగమాగవుతున్నారు. మరో రెండు రోజులు వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో వేల ఎకరాల్లో వరి పంటను సాగుచేశారు. ప్రస్తుతం అవి పూర్తిగా కోత దశలో ఉన్నాయి. కొన్నిచోట్ల వరి కోతలు ప్రారంభమై ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించారు. అకాల వర్షం కారణంగా రైతన్నల గుండెల్లో గుబులు ప్రారంభమైంది. ఇప్పటికే కొన్ని చోట్ల వరి కోతలు అయి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకపోగా, కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతన్నలు దిగాలు పడుతున్నారు. వర్షాలకు పడకముందే వరి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తీసుకొచ్చామని రైతులు పేర్కొన్నారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండించుకుంటే ఈ అకాల వర్షాలతో తమకు తీవ్ర నష్టం వాటిల్లనుందని, అకాల వర్షాలకు వరి ధాన్యం తడిసి నల్లబడక ముందే ప్రభుత్వం వెంటనే వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, అలాగే తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## రైతును చిదిమేసిన ,మొంథా తుఫాన్



**చిగురుమామిడి :అక్టోబర్ 29 (మనం న్యూస్):** ఆరుగాలం కష్టించిన రైతన్నల హృదయాలను చిది మేసిన మొంథా తుఫాన్, చేతికొచ్చిన పంటను రైతులు వారి ధాన్యాన్ని వారి కొనుగోలు కేంద్రాలలో రాసులుగా పోసుకొని ధాన్యాన్ని తూకం వేసే సమయంలో మొంథా తుఫాన్ రైతులకు భారీ నష్టాన్ని కలిగించింది, ముందస్తు చర్యగా రైతులు ధాన్యం తడవకుండా కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ , తుఫాన్అపార నష్టమాటిలింది,అంధ్రాకే పరిమితమైన మొంథా తుఫాన్ బుధవారం రోజున చిగురుమామిడి మండల పరిధిలోని అన్ని వరిదాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు, అమ్మకానికి పోసుకున్న వరి ధాన్యం తడిసి ముద్దవ్వడంతో బోరును విలపించారు ,ఏటా ఏటా అప్పులు తీరుతాయన్న నమ్మకమ్మతో రైతులు పెట్టుకున్నఆశలను తుఫాను గండి కొట్టింది, అనుకోకుండా జరిగిన ఈ హఠాత్తు పరిమాణానికి రైతులు గుండెలు బాదుకున్నారు, తడిసిన వరి ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు, పంట నష్టపోయిన రైతాంగాన్ని సంబంధిత అధికారులు, పంట నష్టాన్ని,సమగ్రంగా సర్వే చేయించి ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు,,

# జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవల కోసం కేంద్ర మంత్రి కృషి

**రూ.1 కోటి 50 లక్షల సిఎస్ఆర్ నిధులతో 15 రకాల వైద్య పరికరాలను అందించిన కేంద్రమంత్రి**

**రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధిని విస్మరించింది**

**జమ్మికుంట ఆసుపత్రిలో అనేక సమస్యలున్నాయి**

**జమ్మికుంట ప్రభుత్వాసుపత్రికి అవసరమైన వైద్యులను వెంటనే నియమించాలి**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**





**జమ్మికుంట, అక్టోబర్ 29 (మనం న్యూస్):** జమ్మికుంట ప్రభుత్వాసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కేంద్రమంత్రి బండి సంజయ్ పని చేస్తున్నారని, ఆ దిశగా రూ.1 కోటి 50 లక్షల సిఎస్ఆర్ నిధులతో 15 రకాల విలువైన వైద్య పరికరాలు సామాగ్రిని అందించారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సిఎస్ఆర్ నిధులతో వైద్య పరికరాలను అందజేసిన నేపథ్యంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి బుధవారం జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, జిల్లా ఓబీసీ మోర్చ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ మరియు స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ఆస్పత్రిని సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆస్పత్రి స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తుందన్నారు. జమ్మికుంట ప్రాంతంలో పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్య సమస్యలకు పెద్ద దిక్కుగా ఉన్న జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో నేడు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుందన్నారు. ఆసుపత్రిలో వివిధ విభాగాలకు అవసరమైన వైద్యుల కొరత ఇక్కడ తీవ్రంగా ఉందన్నారు. సరైన మందులు, ఆరోగ్య పరీక్షలు కూడా లభించలేని స్థితిలో జమ్మికుంట ప్రభుత్వాసుపత్రి ఉందన్నారు. ఇక్కడి ఆసుపత్రిలో అవసరమైన వైద్య సేవలు లభించకపోవడంతో జమ్మికుంట ప్రాంత ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇక్కడి ప్రాంత ఆస్పత్రి సమస్యలను తెలుసుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ జమ్మికుంట ఆసుపత్రి కి అవసరమైన వైద్య పరికరాల కొరతను తీర్చాలనే ఉద్దేశంతో, పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్య అవసరాల కోసం వినియోగించే విలువైన 15 రకాల వైద్య పరికరాలను అందించారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యల పట్ల అలసత్వం ప్రదర్శిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తమ పద్ధతి మార్చుకోవాలని , ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రధానంగా జమ్మికుంట ప్రభుత్వాసుపత్రిలో వివిధ విభాగాల్లో పని చేసే వైద్యుల కొరత తీవ్రంగా ఉందని , వెంటనే ఆ సమస్యను పరిష్కరించడానికి , ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల అధ్యక్షుడు రమణా రెడ్డి, బచ్చు శివకుమార్, కైలాసకోటి గణేష్, రాజేష్ ఠాకూర్, తిరుపతి రెడ్డి, రాకేష్ ఠాకూర్, బల్సుకూరి రాజేష్, రాచపల్లి ప్రశాంత్, రామ రెడ్డి, కేస స్వరూప, ముకుందా సుధాకర్, అప్పాల రవిందర్, ఆకుల తిరుపతి, యాంసాని సమ్మయ్య, చందా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకన్న, మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్



**మంథని,అక్టోబర్29 (మనంన్యూస్):** మంథని మండలంలోనిగాజులపల్లి గ్రామమాజీ ఉపసర్పంచ్ దాడి.క్రాంతికుమార్ కుమారుడు తన మొదటి పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న,మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్ పాల్గొని, చిన్నారుడికి ఆశీర్వాదాలు అందించారు.బాబుకు మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్మాన్, సుఖసంతోషాలతో జీవితం కొనసాగాలని కోరుకుంటూ తమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న,జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ ఆరెల్లి కిరణ్,మబ్బుతిరుపతి, కొండమహేందర్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధిపై సమగ్ర చర్చ ఎమ్మెల్సీలతో బీజేపీ మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్



**శంకరపట్నం అక్టోబర్ 29 (మనం న్యూస్):** కరీంనగర్ 'దిశ' కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజి రెడ్డిలను శంకరపట్నం మండల బీజేపీ అధ్యక్షులు ఏనుగుల అనిల్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, క్రీడా సౌకర్యాలు,గ్రంథాలయ, సైన్స్ ల్యాబ్స్ , ఓపెన్ జిమ్ , క్రీడసామగ్రి₹ కల్పన వంటి కీలక అంశాలపై లోతుగా చర్చించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న నిత్య సమస్యలు, మౌలిక వసతుల కొరత అభ్యాస వనరుల గురించి అనిల్ ఎమ్మెల్సీల దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలల స్థాయిలో తీర్చిదిద్దాలని, ప్రతి పాఠశాలలో సైన్స్ ల్యాబ్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.పాఠశాలల్లో నియమిత సిబ్బంది ఉండాలని, తద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. విద్యార్థులలో పఠనాసక్తిని పెంచేందుకు గ్రంథాలయాల ఆవశ్యకతను తెలిపారు. విద్యార్థులలో శారీరక దృఢత్వాన్ని, క్రీడాస్ఫూర్తిని పెంచేందుకు క్రీడల అభివృద్ధికి ప్రోత్సాహం అవసరం అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పీఈటీ ఉపాధ్యాయుడు తప్పనిసరిగా ఉండేలా చూడాలని కోరారు. అంతేకాకుండా, స్థానిక విద్యార్థులు, యువత ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు వీలుగా ఓపెన్ జిమ్లను పాఠశాలలు లేదా బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు అన్ని విషయాలకు వారు సానుకూలంగా స్పందించినట్లు ఏనుగులు అనిల్ తెలిపారు.





# మంత్రులను కలిసి నిధులు మంజూరు చేయాలని కోరిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్

**మెట్ పల్లి అక్టోబర్ 29 ( మనం న్యూస్)** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మరియు రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లను. బుధవారం హైదరాబాదులో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మర్యాదపూర్వకంగా కలిసి మెట్ పల్లి మార్కెట్ యార్డ్ కొరకు, ఆఫీస్, మరియు కాంప్లెక్స్ భవనా ల కొరకు. నిధులు ఇప్పించాలని మంత్రులను కోరినట్లు ఆయన తెలిపారు.

# కనకదుర్గ రైస్ మిల్లులో జరిగిన ప్రమాద ఘటనపై తక్షణమే జ్యూడిష విచారణ జరిపించాలి

**బి ఎం ఎస్ సీనియర్ నాయకులు బూర్ల లక్ష్మి నారాయణ**



**సుల్తానాబాద్ అక్టోబర్ 29 (మనం న్యూస్):** పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలోని కనకదుర్గ రైస్ మిల్లులో బాయిలర్ పేలిన ఘటనలో గాయపడిన కార్మికులకు వెంటనే కార్పొరేట్ వైద్యం అందించి వారి ప్రాణాలను కాపాడాలని బి ఎం ఎస్ సీనియర్ నాయకులు బూర్ల లక్ష్మి నారాయణ తీవ్రంగా డిమాండ్ చేశారు. నాణ్యత లేని రైస్ మిల్ బాయిలర్ల వాడకం వలన కార్మికులకు పొంచి ఉన్న ప్రమాదం నుండి ఎలక్ట్రికల్ టెక్నికల్ అప్రమత్తం గా ఉండాలన్నారు. నైపుణ్యం కలిగిన బాయిలర్ ఇన్స్పెక్టర్ చే ప్రతి ఆరు నెలలకు ఒకసారి చెకప్ చేయించాలి. బాయిలర్ పేలుడు పై సమగ్ర జ్యూడిషల్ విచారణ జరిపించాలి అని ఆయన యజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గాయపడిన కార్మికులు రాయలింగు కుమార్ లకు కార్పొరేట్ వైద్యం అందించి వారి ప్రాణాలను కాపాడాలన్నారు. రైస్ మిల్లులో ఆరు నెలలకు ఒకసారి చెకప్ లేని బాయిలర్స్ వల్ల పేలుడు సంభవించి కార్మికుల నిండు ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని గాయాలు అయి అంగవైకల్యాల పాలవుతున్నారని కార్మికుల ప్రాణాలపై రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. యజమాన్యాలు తమ రైస్ మిల్లులకు కు పూర్తి ఇన్సూరెన్స్ చేయిస్తారు. కానీ కార్మికుల వృత్తి బీమా చేయరు కార్మికుల ప్రాణాలను పణంగా వ్యాపారం సాగిస్తారే గాని ఇలాంటి ప్రాణ సంఘటన ప్రమాదాలు జరిగినప్పుడు వారి ప్రాణలకు ఎవరు గ్యారెంటీ ఇస్తారని సూటిగా ప్రశ్నించారు. కార్మికులకు పని స్థలాలలో రక్షణ పరికరాలు వెంటనే సమకూర్చాలని డిమాండ్ చేశారు.

# సర్దార్ ఐక్యత మార్చ్ విజయవంతం చేయాలి

**బీజేపీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి...**



**ఇల్లందకుంట, అక్టోబర్ 29 (మనం న్యూస్):** సర్దార్ ఐక్యత మార్చ్ ను విజయవంతం చేయాలని బీజేపీ ఇల్లందకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి పిలుపునిచ్చారు. బిజెపి ఇల్లందకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇల్లందకుంట లో సర్దార్ ఐక్యత మార్చ్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా ఓబీసీ మోర్చా ప్రధానకార్యదర్శి ఆకుల రాజేందర్ మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధులు, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం కరీంనగర్ లో తెలంగాణ చౌక్ నుండి టవర్ సర్కిల్ వరకు నిర్వహించే కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా దేశంలోని 560 సంస్థానాలను ఒక్క జెండా కిందకు తెచ్చి, భారతదేశాన్ని ఏకం చేసిన మహనీయుడిని ప్రతి ఒక్కరు స్మరించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొత్త శ్రీనివాస్, ఇంగ్లే ప్రభాకర్, అబ్బిడి తిరుపతి రెడ్డి, తడిగొప్పుల రమేష్, నల్ల దేవేందర్ రెడ్డి, ఉప్పు దుర్గయ్య, చదువు సాయిరెడ్డి, కోడం భరత్, కంకణాల భాస్కర్ రెడ్డి, అశోక్, సురేష్ పాల్గొన్నారు.

# కలెక్టర్ విద్యార్థినిలకు ధైర్యాన్ని ఇవ్వాలి

**మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభక్క**

**గంగాధర, అక్టోబర్ 29, (మనం న్యూస్) :** కురిక్యాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలకు, వారి తల్లిదండ్రులకు ధైర్యాన్ని ఇవ్వాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకురాలు బొడిగ శోభక్క కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని కోరారు. బుధవారం స్థానిక బిజెపి నాయకులతో కలిసి గంగాధర మండలం కురిక్యాల ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా శోభక్క మాట్లాడుతూ కురిక్యాల పాఠశాలలో విద్యార్థులు నాణ్యమైన విద్యతో చదువుకునేవారని అన్నారు. విద్యార్థినిల పట్ల అటెండర్ యాకుబ్ పాషాకు తోడు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అండగా నిలవడం బాధాకరమన్నారు. ఈ సంఘటన వల్ల విద్యార్థినిలు, తల్లిదండ్రులు ఒక నమ్మకాన్ని కోల్పోవడం జరిగిందని, అమ్మాయిలు ధైర్యంగా పాఠశాలకు రావాలని, తల్లిదండ్రులు పిల్లలకు మనోధైర్యాన్ని నింపి పాఠశాలకు పంపాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు నామమాత్రంగా వారిని సస్పెండ్ చేయడం సరికాదని, ఉపాధ్యాయురాలిని ఉద్యోగం నుండి పూర్తిగా తొలగించాలని, అలాగే అటెండర్ యాకూబ్ పాషా అలా చేయడానికి వెనుక ఎవరెవరి హస్తముందో, కారణాలు ఏమిటో విచారణ చేపట్టాలని అధికారులను కోరారు. ఎప్పుడు, ఎక్కడ కూడా పాఠశాలలో ఇలాంటి ఆలోచనలు ఎవరికి రాకుండా భయం వాతావరణం కల్పించాలని అన్నారు. శోభక్క వెంట బిజెపి మండల శాఖ అధ్యక్షులు పంజాల ప్రశాంత్, నాయకులు వైద రామానుజం, పెరుక శ్రావణ్ కుమార్, తూము నారాయణ, కోల అశోక్, అర్ష రాజు, రేండ్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# నిష్ణతులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యాబోధన



## జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్

**మందమర్రి, అక్టోబర్ 29: (మనం న్యూస్):** నిష్ణతులైన ఉపాధ్యాయుల నియమించి నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం రోజున మందమర్రి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలతో నాణ్యమైన విద్యా బోధనను అందించడం జరుగుతుందని కలెక్టర్ దీపక్ కుమార్ పేర్కొన్నారు. తదనంతరం తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, మధ్యాహ్న భోజన నాణ్యత, పరిసరాలను పరిశీలించారు ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో సకల సదుపాయాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మధ్యాహ్న భోజనంలో పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నామని వివరించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో ఆహారం, శుద్ధమైన త్రాగునీరు అందిస్తున్నమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేయాలని తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.

# కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి కేంద్ర నిధులు

మొదటి పేజీ తరువాయి...

**కరీంనగర్ అక్టోబర్ 29(మనం బ్యూరో):** పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, రాష్ట్రంలో అత్యధికంగా కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గానికి కేంద్ర నిధులు తీసుకువచ్చామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, జిల్లా అభివృద్ధి, కోఆర్డినేషన్ మానిటరింగ్ కమిటీ (దిశ) చైర్మన్ బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అభివృద్ధి, కోఆర్డినేషన్మానిటరింగ్ కమిటీ (దిశ)సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ చైర్మన్, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి ఎన్నో నిధులు మంజూరు చేయించి పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఏ పార్టీకి చెందిన వారైనా నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వవచ్చని తెలిపారు. రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులే కారణమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని వెల్లడించారు. 851 కోట్ల రూపాయల ఎంపీ నిధులను కరీంనగర్ అభివృద్ధికి కేటాయించామని అన్నారు. ప్రభుత్వాసుపత్రిలో ఆధునిక సౌకర్యాలు కల్పించాలన్న ఉద్దేశంతో హుజురాబాద్ హుస్నాబాద్ జమ్మికుంట సిరిసిల్ల ఆసుపత్రులకు అవసరమైన పరికరాలు ఏర్పాటు చేయిస్తున్నామని, అందుకు తగిన విధంగా సిబ్బందిని వైద్యులను నియమించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు 15వేల సైకిళ్లు ఉచితంగా అందజేశామని మరో 5 వేల సైకిల్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్స్ తగ్గాయని అన్నారు. పీఎం శ్రీ నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్ళిస్తే కఠిన చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్, మౌలిక సదుపాయాలు అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎంపీ నిధుల ద్వారా మంజూరైన పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. గన్నేరువరం బ్రిడ్జి, కేంద్రం సేతు బంధన్ పథకం ద్వారా మంజూరు చేసిన కరీంనగర్ ఆర్ఓబి నిర్మాణం తదితర పనులన్నీ వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రానున్న నాలుగు సంవత్సరాల కాలానికి సరిపడా మందుల ఇండెంట్ తనకు సమర్పించాలని, నిధులు సమకూరుస్తానని వెల్లడించారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కరీంనగర్ సిరిసిల్ల జిల్లాలోని అంగన్వాడీ టీచర్లకు రోజువారి నివేదికల సమర్పించేందుకు ఉచితంగా ట్యాబ్ అందజేస్తామని తెలిపారు. సోలార్ పవర్ వినియోగం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య మాట్లాడుతూ పాఠశాలల్లో మరుగుదొడ్లు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. తన క్షేత్రస్థాయి పర్యటనలో అనేక పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేవని వెల్లడించారు. కస్తూరిబా పాఠశాలల్లో సిబ్బంది వేతనాలు పెంచాలని, మోడల్ స్కూల్ సిబ్బందికి ప్రతినెలా క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని సూచించారు. మధ్యలో చదువు ఆపేసిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారిని తిరిగి పాఠశాలలో చేర్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. విద్య, వైద్యం తదితర రంగాల్లో కేంద్రం అనేక నిధులు వెచ్చించి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకునేలా వారికి గ్రామస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారుల్లో ఉందని అన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిరిసిల్ల ఇన్చార్జి కలెక్టర్ గరీమా అగర్వాల్, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణి సంస్థ ఉత్పత్తికి కాక ఉద్యోగుల సంక్షేమానికే ప్రధమ ప్రాధాన్యత



## మందమర్రి జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ

**మందమర్రి, అక్టోబర్ 29 (మనం న్యూస్):** సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత లోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి ప్రధమ ప్రాధాన్యత నిస్తుందని మందమరి జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ అన్నారు. బుధవారం సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ యూనియన్ తో పదకొండవ స్ట్రక్చర్ మీటింగుకు జనరల్ మేనేజర్ నేను రాధాకృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడారు. సింగరేణి కార్మికుల పలు సమస్యల పరిష్కారానికి మందావరి బ్రాంచ్ సెక్రటరీ చలేంద్ర సత్యనారాయణ ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ నాగ మల్లేష్ మరియు ఏఐటి నైస్ నాయకులు తో నిర్మాణాత్మక సమీక్ష సమావేశం నిర్వహించారు. సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకతలలో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనదని గత సమావేశంలో జరిగిన పనుల యొక్క పురోగతి గూర్చి వివరించారు రాధాకృష్ణ మాట్లాడుతూ గుర్తింపు సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించ వలసిందిగా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు ఇప్పటివరకు ఉత్పత్తి లక్ష్యసాధనలో ఎలా సహకరించారు ఇకముందు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, కే.కే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, కే.కే ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, ఐ ఈ డి ఎస్ ఇ కిరణ్ కుమార్,ఏరియా స్టోర్స్ డీ.జీ.ఎం ఈ అండ్ ఎం సురేష్, సివిల్ ఎస్.ఇ రాము, రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ డి.వై.సీ.ఎం.వో ఎం.మధు కుమార్, డి.వై.పి.ఎం సందీప్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అలీ,బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, ఏఐటీయూసీ మందమర్రి ఏఐటీయూసీ జాయింట్ బ్రాంచ్ సెక్రటరీ కంది శ్రీనివాస్, ఏఐటీయూసీ స్ట్రక్చర్ కమిటీ మెంబర్ రమ, సీనియర్ అధికారులు, ఏఐటీయూసీ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటానికి పిలుపు నివ్వాలి

## గెలిచిన సంఘాలకు హితవు

## సి ఐ టి యు రాష్ట్ర అధ్యక్షులు రాజారెడ్డి



**మందమర్రి, అక్టోబర్ 29:( మనం న్యూస్ )** గెలిచిన సంఘాల పట్ల కార్మికుల్లో నమ్మకం కోల్పోక ముందే ఒంటరిగా కాకుండా అన్ని యూనియన్లను కలుపుకొని యజమాన్యంపై పోరాడాలని రాజారెడ్డి అన్నారు. బుధవారం కేకే ఓ సి పి లో నిర్వహించిన గేట్ మీటింగ్ కు హాజరై ఎన్నికలు నిర్వహించిన కార్మిక సమస్యలు పరిష్కారం కావడం లేదని ఐక్య పోరాటాలే శరణ్యమని ఐక్య పోరాటానికి పిలుపునిచ్చి పెద్దన్న పాత్ర పోషించాలని గెలిచిన సంఘాలకు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు రాజారెడ్డి హితవు పలికారు. గెలిచిన సంఘాల అసమర్థతతో పరిష్కారానికి నోచుకోని కార్మిక సమస్యలపై సిఐటియు రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. గత సంవత్సరం క్లారికల్ పోస్టుల కొరకు నోటిఫికేషన్ ఇచ్చిన పరీక్షల నిర్వహించకపోవడం ప్రతి నెల జరిగే మెడికల్ బోర్డు ఆగిన పట్టించుకోకపోవడం పట్టించుకోకపోవ రెండు సంవత్సరాల కాల పరిమితి ఉన్న కార్మికులను మెడికల్ కు అప్లై చేసుకోమని చెప్పి అప్లై చేసుకున్న కార్మికులకు వారి రిటైర్మెంట్ దగ్గరికి వస్తున్న మెడికల్ బోర్డుకు పిలవకుండా ఉండి డిపెండెంట్ ఉద్యోగాలు పోగొట్టడానికి యాజమాన్యం ప్రయత్నం చేస్తుంటే గెలిచిన సంఘాలు వత్తాసు పలికినట్లు అవుతుందన్నారు. మరోవైపు డ్యూటీ చేయని కార్మికులకు తూతూమంత్రంగా కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారి సమస్యలకు సరైన కారణాలు తెలుసుకొని వాటి పరిష్కారానికి ఆలోచించకుండా పనిచేయలేదని అపవాదు మోపుతూ ఛార్జ్ షీట్లు ఇస్తూ యాజమాన్యం 150 కన్నా తక్కువ మస్టర్లు ఉన్నవారిని డిస్మిస్ చేయడానికి సర్క్యులర్ ఇవ్వడం సరికాదని అన్నారు. గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగే రెండు సంవత్సరాలు కాలపరిమితి ముగియడానికి వస్తున్న ఇప్పటివరకు గెలిచిన సంఘాల మేనిఫెస్టోలో ఉన్న మొదటి డిమాండ్లలో సొంతింటి కల పెరక్స్ మీద ఐటి మాఫీ మారుపేర్ల వంటి సమస్యలను పరిష్కారానికి అతి గతి లేదని ఆయన విమర్శించారు. మళ్ళీ జరిగే సింగరేణి ఎన్నికల్లో ఇవే హామీలు కార్మికులకు చెప్పేలా ఉన్నారని ఎద్దేవా చేశారు. గెలిచిన కార్మిక సంఘాల పట్ల కార్మికుల్లో నమ్మకం కోల్పోక ముందే ఇప్పటికైనా ఒంటరిగా కాకుండా అన్ని యూనియన్ లను కలుపుకొని యాజమాన్యంపై పోరాటానికి పిలుపునిచ్చే పెద్దన్న పాత్ర పోషించాలని గెలిచిన సంఘాలకు సూచన చేశారు. కేకే ఓసికి మున్సిపాలిటీ ప్రకారం ఇంటి కిరాయి మొదటి స్ట్రక్చర్ మీటింగ్లో మాట్లాడి చెప్పిన నాయకులు రెండు సంవత్సరాలు గడిచిన ఇప్పటికి ఇంటి కిరాయి ఇప్పించడంలో విఫలమవుతున్నారని ఇది వారి చేతగాన తనానికి నిదర్శనం అన్నారు. సింగరేణిలోని దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కొరకు గెలిచిన సంఘాలు,యాజమాన్యంపై ఒత్తిడి తేవడానికి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పిలుపులో కార్మికులందరూ భాగస్వామ్యం కావాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.వెంకట స్వామి, అల్లి.రాజేందర్ ఉపాధ్యక్షులు వడ్లకొండ.ఐలయ్య ఓసి కార్మికులు పాల్గొన్నారు.

# మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం




## సింగిల్ విండో చైర్మన్, ఏఎంసీ చైర్మన్

**కరీంనగర్ అక్టోబర్ 29(మనం బ్యూరో):** రామడుగు మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల సహకార సంఘం అధ్యక్షులు వీర్ల వెంకటేశ్వరరావు, గోపాలరావుపేట ఏఎంసి చైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి లతో కలిసి ప్రారంభించారు.. రామడుగు మండల కేంద్రంతో పాటు గోపాలావుపేట్, వెంకటరావుపల్లి, లక్ష్మీపూర్ ,చిప్పకుర్తి, రామచంద్రపూర్ ,పందికుంట, దేశరాజు పల్లి గ్రామాలలో బుధవారం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది.. అనంతరం సహకార సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను ధాన్యం కొనుగోలు కేంద్రాల లో విక్రయించాలని సూచించారు.. ప్రతి ధాన్యం గింజను ఆంక్షలు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేపట్టాలని.. ప్రతి కొనుగోలు కేంద్ర సెంటర్లలో రైతులకు అందుబాటులో ఉండే విధంగా సహకార సంఘం తరపున టార్పిన్ కవర్లతోపాటు గన్ని సంచులను అందుబాటులో ఉంచడం జరిగిందని పేర్కొన్నారు.. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించిన వెనువెంటనే ప్రభుత్వం విక్రయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజి హరీష్ ,వైస్ చైర్మన్ పిండి సత్యం, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట్ల వెంకటరెడ్డి, నాయకులు నా గి శేఖర్, జూపాక మునీందర్, అనంతరెడ్డి, పంజాల శ్రీనివాస్, ఎండి అబ్దుల్ అజీజ్, మునీందర్ తదితరులు పాల్గొన్నారు..

# వర్షం...రైతన్నకు కష్టం

**రాయికల్, అక్టోబర్ 29(మనం న్యూస్):** అల్పాపీడనం ధోరణి వల్ల కురుస్తున్న అకాల వర్షాలకు రాయికల్ మండలం లోని రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అన్నదాతకు నష్టం తెచ్చి పెడుతున్నాయి. రాయికల్ మండలంలోని మైతాపూర్ తో పాటు వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు వర్షాలకు ఇబ్బందులు పడుతున్నారు.వరి ధాన్యం, తడిచి ముద్ద అవుతున్నాయి. అకాల వర్షాలు రైతులకు నష్టం చేస్తున్నాయి.ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు



## వాహనదారులకు బిగ్ అలెర్ట్... ఇకపై సీసీ కెమెరాల ఆటోమేటిక్ క్లిక్..

**వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ కెమెరాను వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డితో కలసి ప్రారంభించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.**



**వేములవాడ అక్టోబర్ 29 (మనం న్యూస్):** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ కెమెరాలను కే.ఎస్.పి శేషాద్రిని రెడ్డితో కలిసి ప్రారంభించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వేములవాడ పట్టణ పరిధిలోని కోరుట్ల బస్టాండ్, సాయిరక్ష చౌరస్తా, ఒల్ బిడ్జి, తిప్పపూర్ బస్టాండ్ కరీంనగర్ నుండి వచ్చే దారి, సిరిసిల్ల నుండి వచ్చే దారిలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (అ్యాఖ) సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని,ఈకెమెరాల ద్వారా పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాల,ర్యాష్ డ్రైవింగ్,త్రిబుల్ డ్రైవింగ్,మైనర్ డ్రైవింగ్,సెల్ ఫోన్ డ్రైవింగ్,నంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాల నంబర్ ప్లేట్స్ ఆటోమేటిక్గా స్కాన్ చేసి సంబంధిత వాహనాల యజమానులకు ఈ-చాలాన్ జారీ చేయబడుతాయన్నారు. ఈఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలను నియంత్రించడం,చోరీ వాహనాలను గుర్తించడం,అనుమానిత వాహనాలు గుర్తించడం,నేర పరిశోధనలో వేగం పెరగడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని చెప్పారు.పట్టణ ప్రజలు,వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం,స్పీడ్ పరిమితులలో డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవ్ చేయరాదు వంటి నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఆటోమేటిక్ సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన వేములవాడ పట్టణానికి చెందిన ఐఆ వారిని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వేములవాడ పట్టణానికి చెందిన ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు పట్టణ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, రూరల్ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు రామ్మోహన్,రూరల్ ఎస్.ఐ వెంకట్రాజం,ఎల్లగౌడ్, రాజు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే హరీష్ రావును పరామర్శించిన సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి



**కరీంనగర్ అక్టోబర్ 29(మనం బ్యూరో).:** గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై మంగళవారం మృతి చెందిన తన్నీరు సత్యనారాయణ రావు కుమారుడైన మాజీ మంత్రివర్యులు,సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ను బుధవారం కోకాపేటలోని ఆయన నివాసంలో సిపిఐ మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పరామర్శించారు. మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ మాజీ ఎంపీ సీతారాం నాయక్ తో కలిసి సత్యనారాయణ రావు చిత్రపటానికి చాడ వెంకటరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ సత్యనారాయణ రావు ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహించి ఎంతో మంచి పేరు సంపాదించుకున్నారని, ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న క్రమంలో అందరితో కలిసిమెలిసి ఉండేవారని, మంచితనం ,మానవత్వంతో,ఉద్యోగ బాధ్యతల పట్ల ఎంతో అంకితభావం,నిబద్ధతతో పనిచేసారని, తన కుమారుడు హరీష్ రావు రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తూ ప్రజలకు సేవ చేయడం పట్ల తండ్రిగా సత్యనారాయణ రావు ఎంతో సంతోషపడేవారని అలాంటి గొప్ప వ్యక్తిత్వం ఉన్న సత్యనారాయణ రావు అనారోగ్యంతో మృతి చెందడం పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నట్లు చాడ వెంకటరెడ్డి తెలిపారు. పరామర్శించిన వారిలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి ఉన్నారు.

# పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తాం

**ఖాతాదారులకు రక్షణగా ఉంటాం....**

**లేక్ పోలీస్ స్టేషన్, మానేరు డ్యాం పై ప్రచారం ...**

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్ అక్టోబర్ 29(మనం బ్యూరో):** విశ్వాసంగా సేవలందించడమే ధ్యేయంగా మీ ముందుకు వచ్చిన మా పానల్ అభ్యర్థులను అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.విశ్వాసనీయతకు చిరునామా మా ప్యానల్ అభ్యర్థులు అనీ ఏలాంటి లాభాపేక్ష లేకుండా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని, వారిని ఎన్నికల్లో ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం ఉదయం కరీంనగర్ లోని లేక్ పోలీస్ స్టేషన్, మానేరు డ్యాం కట్టపై అర్బన్ బ్యాంకు అభ్యర్థుల గెలుపు కోసం వెలిచాల రాజేందర్ రావు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వాకర్సు, మహిళలు సీనియర్ సిటిజన్స్, పలువురు ప్రతినిధులను కలిసి తమ ప్యానల్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వాకర్సు, స్విమ్మర్స్, క్రీడాకారులు పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో రాజేందర్ రావు ప్రత్యేకంగా మాట్లాడారు. విశ్వాసంగా. అవినీతి రహితంగా సభ్యులు మెచ్చేలా.. డిపాజిట్లకు రక్షణ కల్పించేలా.. వారిలో నమ్మకం కలిగేలా అర్బన్ బ్యాంకును తెలంగాణ రాష్ట్రంలోనే స్మార్ట్ బ్యాంకుగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. జాతీయ బ్యాంకులకు దీటుగా అర్బన్ బ్యాంకును తీర్చిదిద్దుతామని మెరుగైన సేవలు అందించేలా డిజిటలైజేషన్ హామీ ఇచ్చారు. ఖాతాదారులకు వెంట వెంటనే సేవలు అందేలా బ్యాంకును సంస్కరిస్తామని చెప్పారు. అర్బన్ బ్యాంకు అభివృద్ధిలో మా తండ్రి మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ జగపతిరావు కీలక పాత్ర ఉందని తెలిపారు. గతంలో అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో నాలుగుసార్లు సొంతంగా ప్యానల్ ఏర్పాటు చేసి గెలిపించుకున్నారనీ, రెండుసార్లు ముద్దసాని కనుకయ్య ఒకసారి బొమ్మరాతి రాజేశం మరోసారి డి శంకర్ కు అర్బన్ బ్యాంక్ చైర్మన్ గా అవకాశం కల్పించారని తెలిపారు. తన తండ్రి అర్బన్ బ్యాంకు అభివృద్ధికి ఏ విధంగా కృషి చేశారో.. అదే విధంగా తాను ముందుండి బ్యాంకును అన్నిరంగాల్లో తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. తాను ముందుండి బ్యాంకు అభివృద్ధికి కృషి చేస్తాననీ, ఎక్కడికెళ్లినా అర్బన్ బ్యాంక్ మెంబర్లు తమ ప్యానెల్ కు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారనీ, వారినీ మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో తమ ప్యానల్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని రాజేందర్ రావు కోరారు. గతంలో అవినీతి ఆరోపణలు చేసుకున్న వారు ఎన్నికలను ఆపిన వారు మళ్లీ అధికారం కోసం ప్రాకులాడుతున్నారనీ, వారి పట్ల అర్బన్ బ్యాంక్ మెంబర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. వారు మళ్లీ ముందుకు వచ్చి ఓట్లు అడగడం విచిత్రంగా ఉందని పేర్కొన్నారు. అర్బన్ బ్యాంక్ మెంబర్లు అప్రమత్తంగా ఉండి తమ ప్యానెల్ ను ఆదరించాలని రాజేందర్ రావు కోరారు.ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులు మూల వెంకట రవీందర్ రెడ్డి, ఇ లక్ష్మణ్ రాజు, అనురాసు కుమార్, వజీర్ అహ్మద్, ఉయ్యాల ఆనందం, చిందం శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, మన్నె అనంత రాజు, మునిఫల్లి ఫణిత, దామెర శ్రీలత రెడ్డి కాంగ్రెస్ నాయకులు, ఆకుల ఉదయ్ అనంతుల రమేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రన్ ఫర్ యూనిటీ' విజయవంతం చేయండి..

**కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం**




**కరీంనగర్ అక్టోబర్ 29(మనం బ్యూరో):** భారతదేశ ఉక్కు మనిషి, స్వతంత్ర భారతదేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరుగు అలుగునూర్ చౌరస్తా వద్ద ప్రారంభమై, అలుగునూర్ చౌరస్తా, ఎన్టీఆర్ విగ్రహం, కమాన్ చౌరస్తా, బస్టాండ్ మీదుగా సాగి, పోలీసు హెడ్ క్వార్టర్స్ లోని పరేడ్ గ్రౌండ్ లో ముగుస్తుంది. ఈ 'రన్ ఫర్ యూనిటీ' లో పాల్గొనదలిచిన వారు కింద తెలిపిన లింక్ ద్వారా తమ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి. tps://docs.google.com/forms/d/e/1FAIpQLSc3BIKEJge&voUAlE1jLJ08Pdw74rTUUA3U&cIXpTR0T3Q2zg/viewform?usp=dialog ఈ పరుగులో పాల్గొనే ప్రతి సభ్యుడికి ఒక టీ షర్ట్ అందజేయబడుతుంది.కరీంనగర్ జిల్లాలోని అన్ని మండలాల యువతీ యువకులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో ఈ పరుగులో పాల్గొని రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌష్ ఆలం విజ్ఞప్తి చేశారు.

## చిగురుమామిడి మండలంలో భారీ వర్షం



**వరి,పత్తి పంటలకు తీవ్ర నష్టం..**

**పలు గ్రామాల్లో ఇండ్లల్లోకి చేరిన వరద నీరు..**

**చిగురుమామిడి: అక్టోబర్ 29 (మనం న్యూస్):** తుఫాన్ నేపథ్యంలో కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి.దీంతో వరి,మొక్కజొన్న,పత్తి వంట వేసిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.కొనుగోలు సెంటర్ల వద్ద ధాన్యం కుప్పలు తడిసిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండలంలోని పలు గ్రామాల్లో ఇళ్లలోకి వరద నీరు చేరడంతో వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది.శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉన్న పేదలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.సుందరగిరి గ్రామానికి చెందిన బాకం సదానందం ఇల్లు పూర్తి శిథిలావస్థకు చేరడంతోపాటు వరద నీరు ఇంట్లోకి వచ్చిందని,తమ పరిస్థితి మరి దారుణంగా ఉందని వారి కుటుంబ సభ్యులు రోధిస్తూ తెలిపారు.సుందరగిరి గ్రామ ఊర చెరువులోకి వెళ్లే వరద నీరు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక తమ ఇళ్ళలోకి మురుగునీరు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని కన్నీటి పర్యటమవుతున్నారు. శిథిలావస్థలో ఉన్న ఇల్లుకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తే తమ ఇంటిని పునర్ నిర్మించుకుంటామని బాకం సదానందం కుటుంబ సభ్యులు కోరుతున్నారు.భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని తాహసిల్దార్ ముద్దసాని రమేష్,ఎంపీడీవో విజయ్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం

**ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో బిక్షాటన.....**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్..**

**కరీంనగర్ అక్టోబర్ 29(మనం బ్యూరో):** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం నిరక్ష్యం చేయడం వల్ల ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కళాశాలలు బంద్ చేయడం వల్ల విద్యార్థుల చదువులకు తరచూ ఆటంకాలు కలుగుతున్న ప్రభుత్వం లో చలనం లేకపోవడం సిగ్గు చేటని, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ అన్నారు. స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని బుధవారం ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భిక్షాటన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తూ ఫీజు బకాయిలు విడుదల చేయడం లేదని,సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడం సీఎం నిర్లక్ష్యానికి నిదర్శనమని,వెంటనే ప్రభుత్వం కళాశాలల యాజమాన్యాలతో చర్చించి పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థులను ఏకం చేసి ప్రభుత్వం పై మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహిస్తామని మచ్చ రమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, నగర నాయకులు కసిరెడ్డి సందీప్ రెడ్డి, రాహుల్, ఏ నోస్ , మచ్చ అభిలాష్ రాజేష్ ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.



# అంబాల ప్రభాకర్ ఘన సన్మానం



**జమ్మికుంట, అక్టోబర్ 29 (మనం న్యూస్):** ఇటీవల తమిళనాడు హోసూర్ లో జరిగిన ' ఏషియా ఇంటర్నేషనల్ రీసెర్చ్ యూనివర్సిటీ' నుండి డాక్టరేట్ అవార్డును అందుకున్న డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు)ను బుధవారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ మాలతి అధ్యాపకులు శాలువ కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాలతి మాట్లాడుతూ... సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో చదువుతోపాటు క్రీడా, కళలు, అంకితభావంతో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన మార్గం (పే బ్యాక్ టు ద సొసైటీ) నినాదంతో ప్రభాకర్ సమాజ సేవ చేసి ప్రతిష్టాత్మకమైన డాక్టరేట్ అవార్డును పొందడం అభినందనీయమని అన్నారు. ఈ అవార్డు రావడం మరింత బాధ్యతను పెంచిందని దానికి అనుకూలంగా ఆపదలో ఉన్న నిరుపేదలకు అండగా నిలవాలని కోరారు. సూపరింటెండెంట్ సురేష్, సీనియర్ ఫ్యాకల్టీ వెంకటేశ్వర్లు, శంకరయ్య, రాధిక, సమత, పద్మజ, వసుమతి, కళ్యాణి, మస్రత్, చైతన్య, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**సుల్తానాబాద్ అక్టోబర్ 29 (మనం న్యూస్):** మొంథా తుపాన్ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ సూచించారు. ఇప్పటికే చెరువులు, వాగులు నిండుకుండలా మారాయని, ఎట్టి పరిస్థితుల్లోనూ వాగులు, మత్తడులు దాటే ప్రయత్నం చేయవద్దని ఆయన కోరారు. రోడ్లపై గుంతలు గమనించి జాగ్రత్తగా ప్రయాణించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని, అవసరమైతే డయల్ 100ను సంప్రదించవచ్చని ఎస్సై పేర్కొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు



### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, అక్టోబర్ 29 (మనం ప్రతినిధి):** భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రెవెన్యూ శాఖ పని తీరు పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. భూ భారతి దరఖాస్తులు, సాధా బైనామా, మీ సేవా దరఖాస్తులు, ఎస్.ఐ.ఆర్ ఓటర్ జాబితా, అసైన్మెంట్ భూముల సమస్యలు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ భారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సాధా బైనామా దరఖాస్తులను పరిశీలించి నిబంధనలు ప్రకారం అర్హత ఉన్నవాటికి పట్టా అందించే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. 22ఏ రిజిస్టర్ సంబంధించి ప్రతి మండలంలో ప్రభుత్వ ఆస్తులు, దేవాదాయ భూముల, ఇతర రిజిస్ట్రేషన్ చేయకూడని భూముల జాబితా సిద్ధం చేయాలని అన్నారు. మీ -సేవా ద్వారా వివిధ అవసరాల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకున్న సర్టిఫికెట్లు నిర్ణిత సమయం లోగా వారికి అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎస్.ఐ.ఆర్ సంబంధించిన డెస్క్ పని శనివారం నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం రోడ్లు భవనాల శాఖ అధికారులతో కలిసి జిల్లాలో చేపట్టిన పలు రోడ్డు అభివృద్ధి పనుల పెండింగ్ భూ సేకరణ₹ పై చర్చించారు. పెద్దపల్లి బైపాస్ రోడ్డు భూ సర్వే పనులు సకాలంలో పూర్తి కావాలని కలెక్టర్ తెలిపారు. కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి పెండింగ్ భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రామగుండం మారేడు పాక ఆర్ అండ్ ఆర్ కాలనీ పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవిన్యూ డివిజన్ అధికారులు బి గంగయ్య , సురేష్ తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తికి జైలు శిక్ష

**గోదావరిఖని, అక్టోబర్ 29 (మనం న్యూస్):** డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష విధించినట్లు రామగుండం ట్రాఫిక్ సిఐ బి రాజేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ట్రాఫిక్ సిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన నలుగురిని, సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరుచగా ముగ్గురికి 6 వేల రూపాయల జరిమానా, మెకానిక్ గా పని చేస్తున్న వ్యక్తి రెండవసారి పట్టుబడగా మూడు రోజుల జైలు శిక్ష విధించగా కరీంనగర్ జిల్లా జైలుకు తరలించినట్లు రామగుండం ట్రాఫిక్ సిఐ రాజేశ్వరరావు పేర్కొన్నారు.



# మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ శిబిరం

**గోదావరిఖని, అక్టోబర్ 29 (మనం న్యూస్):**రామగుండం ఎన్టీపిసి సిఎస్ఆర్-సిడి ద్వారా దీప్తి మహిళా సమితి ఆధ్వర్యంలో పరిశ్రమ పరిసర ప్రాంతాల గ్రామాలకు చెందిన 50 మంది మహిళలకు మూడు నెలలు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని, ఈ శిక్షణ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్, సాయి సేవ సమితి వద్ద నిర్వహించబడునని ఆసక్తి కలిగిన 18- 35 ఎంవత్సరాల వయస్సు గల మహిళలు ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ ఫోటోతో నవంబర్-7 లోపు రిజిస్ట్రేషన్ కోసం జీ కార్తీక్ 8106044670, చిలుముల శంకర్ 9794180335 లను సంప్రదించాలని పేర్కొన్నారు.



# ఒకే ఇంట్లో రెండుసార్లు దొంగతనం

### దొంగ నుండి 12 లక్షల రూపాయలు స్వాధీనం

**కరీంనగర్ అక్టోబర్ 29(మనం బ్యూరో):** ఒకే ఇంట్లో రెండుసార్లు దొంగతనం చేసి దొరికిపోయిన దొంగ అట్టి వ్యక్తి నుండి సుమారు 12 లక్షల రూపాయలు విలువగల బంగారం సొత్తు స్వాధీనం చేసుకున్న పోలీసులు. కరీంనగర్ రూరల్, తీగలగుట్టపల్లి లోని రెవెన్యూ కాలనీలో ఈ సంవత్సరం ఫిబ్రవరి జూన్ నెలలలో ఒకే ఇంటిలో రెండుసార్లు దొంగతనం జరగగా కరీంనగర్ రూరల్ పిఎస్ లో కేసు నమోదు అయినది కాగా కరీంనగర్ సిపి గౌష్ ఆలం ఆదేశాల మేరకు కరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్ అట్టి దొంగతనంలను చేదించుటకై కరీంనగర్ రూరల్ సిఐ ఏ.నిరంజన్ రెడ్డి , సిసిఎస్ సిఐ ప్రకాష్ గౌడ్ లకు అప్పగించగా వారు ఈ కేసును ఛేదించారు, తీగలగుట్టపల్లి లోని రెవెన్యూ కాలనీకి చెందిన మహమ్మద్ ముస్తాక్ తండ్రి అక్బర్ అనునతడు ఆన్లైన్ బెట్టింగ్ గేమ్ డాష్ రమ్మీ అను అప్లికేషన్ను తన ఫోన్లో డౌన్లోడ్ చేసుకుని గత రెండు సంవత్సరాల నుండి ఆడుతూ అట్టి ఆటకు అలవాటు పడి లక్షల్లో నష్టపోయి అప్పులల్లో కూరుకుపోయి వాటిని తీర్చుటకు దొంగగా మారినాడు, వివరాల్లోకి వెళితే మహమ్మద్ ముస్తాక్ గత సంవత్సరంన్నర నుండి కోదాడ దగ్గరలోని మేళ్లచెరువు వద్ద బాయిలర్ ఆపరేటర్ గా పని చేస్తున్నాడు ఆన్లైన్ బెట్టింగ్ గేమ్ డాష్ రమ్మీ ఆడుటకు అలవాటు పడి తన తల్లిదండ్రులకు తెలియకుండా తన స్నేహితులు మరియు తెలిసిన వారి వద్ద డబ్బులు అప్పుచేసి డాష్ రమ్మి అను ఆన్లైన్ బెట్టింగ్ యాప్ దానిలో ఆడి పోగొట్టుకొని తిరిగి చెల్లించలేక దొంగగా మారాడు ఇందుకోసం ఇదే సంవత్సరం ఫిబ్రవరి జూన్ నెలలో తాళం వేసి ఉన్న ఇండ్లను గుర్తించి తీగల గుట్టపల్లి లోని ఒకే ఇంట్లో రెండుసార్లు కిటికీ యొక్క గ్రిల్ తొలగించి ఇంట్లోకి చొరబడి బంగారం , నగదును దొంగతనం చేసినాడు . జూబ్లీ నగర్ లోని దర్గా సమీపంలో గల ఒక ఇంట్లోకి చొరబడి టీవీని దొంగలించినాడు. బంగారం ఇక్కడ ఎవరూ కొనక పోవడంతో కోదాడ వెళ్లి అక్కడ అమ్మడానికి ప్రయత్నించాడు అక్కడ కూడా ఎవరూ కొననందున తిరిగి తీగలు గుట్టపల్లి కి వచ్చి కరీంనగర్ లో గాని వరంగల్ లో గాని మంచిర్యాలలో గాని అమ్ముదామని నిర్ణయించుకొని బుదవారం తీగల గుట్టపల్లి లోని రైల్వే స్టేషన్ కు వచ్చి బయట నిలబడి ఉండగా పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించుచుండగా కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి , సిబ్బంది పట్టుకొని అతని వద్ద దొంగలించబడిన సొమ్ము సుమారు 91 గ్రాముల బంగారం, 5 వేల రూపాయల నగదు ఒక సెల్ ఫోను పోలీసులు స్వాధీనపరచుకొని పిఎస్ కు తిరిగి వచ్చి తదుపరి చర్య నిమిత్తం రిమాండ్ కు తరలించారు. దొంగతనంలో కేసుల్లోని నేరస్తుడైన మహమ్మద్ ముస్తాక్ ను పట్టుకున్న కరీంనగర్ రూరల్ సీఐ ఏ.నిరంజన్ రెడ్డి సిసిఎస్ సిఐ ప్రకాష్ గౌడ్ ను ఎస్సు లక్ష్మారెడ్డి మరియు సిసిఎస్ హెచ్ సి ఎండి హసనోద్దీన్ పిసి ఎన్.శేఖర్ పిసి ఎండి ఖలీఫా రూరల్ హెచ్సి శ్రీరాములు పిసి సల్మాన్ లను సిపి గౌష్ ఆలం ఏసిపి విజయ్ కుమార్ లు అభినందించినారు. సిబ్బందికి నగదు రివార్డును అందజేశారు.

# అకాల వర్షాలతో అన్నదాత ఆగమాగం



### తుపాను ప్రభావంతో నేలకొరిగిన వరి పంట

### కొనుగోలు కేంద్రాలలో తడిసి ముద్దవుతున్న ధాన్యం

**హుజురాబాద్, అక్టోబర్ 29 (మనం న్యూస్):** ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికందే సమయంలో అకాల వర్షాలు పడుతుండడంతో అన్నదాత పరిస్థితి ఆగమాగం అవుతుంది. నియోజకవర్గ వ్యాప్తంగా కొంతమంది రైతులు వరి పంటను కోసేందుకు సిద్ధమవుతుండగా మరి కొంతమంది రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోశారు. అకాల వర్షాలతో అన్నదాత పరిస్థితి ముల్లే నక్క పై తాటి పండు పడ్డ చందనముగా తయారైంది. బుధవారం ఉదయం నుంచి మొంథా తుపాను ప్రభావం కారణంగా కురుస్తున్న అకాల వర్షంతో హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని జమ్మికుంట, హుజురాబాద్, ఇల్లందకుంట, కమలాపూర్, వీణవంక మండలాలలో వరి, పత్తి పంటలు నీట మునిగాయి. గ్రామీణ ప్రాంతాల్లోని వాగులు పొంగిపొర్లుతుండడంతో పలు గ్రామాలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం వాటిల్లుతుంది. తుఫాన్ ప్రభావం రెండు రోజులు ఉంటుందని అధికారులు హెచ్చరికలు జారీ చేస్తుండడంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని లోతట్టు నివాస గృహాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్తున్నారు. ప్రధాన రహదారుల మీదుగా వరద నీరు ప్రవహిస్తుండడంతో వాహనదారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. హుజురాబాద్ పట్టణంలోని పలు ఇండ్లలోకి నీరు చేరడంతో ఆయా నివాస గృహాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# కనకదుర్గ రైస్ మిల్లులో పేలిన బాయిలర్



### ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలు

**సుల్తానాబాద్ అక్టోబర్ 29 (మనం న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి శివారులోని కనకదుర్గ రైస్ మిల్లులో ప్రమాదవశాత్తు బాయిలర్ పేలి భారీ నష్టం వాటిల్లింది. రామస్వామి, కుమారులకు ఇద్దరికి గాయాలు కాగా గమనించిన యజమాన్యం హుటాహుటిన వారిని కరీంనగర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇద్దరిలో ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి కనకదుర్గ రైస్ మిల్లులో బుధవారం తెల్లవారుజామున ఒక్కసారిగా భారీ శబ్దం వినిపించింది. కళ్ళు మూసి తెరిచేలోపు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ప్రమాదవశాత్తు రైస్ మిల్లు బైలర్ పేలింది అని యజమాని తెలిపారు. ఈ ప్రమాదం లో రెండు గోదాములతో పాటు మిషనర్స్, వరి ధాన్యం, బియ్యం తదితర దెబ్బతిని నష్టం వాటిల్లిందన్నారు, దాదాపుగా రెండు కోట్ల వరకు నష్టం వాటిలిందని యజమాని తిరుపతి రెడ్డి తెలిపారు. విషయం తెలుసుకున్న సుల్తానాబాద్ పోలీసులు, రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను పరిశీలించారు.

# అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు




### మెగా రక్తదాన శిబిరం - సీపీ గౌష్ ఆలం

**కరీంనగర్ అక్టోబర్ 29(మనం బ్యూరో):** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా, బుధవారం కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోగల అస్త్ర కన్వెన్షన్ హాలు నందు రక్తదాన శిబిరం (బ్లడ్ డొనేషన్) కార్యక్రమం నిర్వహించినట్లు కరీంనగర్ పోలీసు కమీషనర్ సీపీ గౌష్ ఆలం తెలిపారు. నగరంలోని ఈ కార్యక్రమంలో పలువురు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21 ఇండో - చైనా సరిహద్దుల్లో (లఢక్ ) లో జరిగిన సంఘటనలో 10 మంది జవానులు మృతి చెందినందున ప్రతీ సంవత్సరం అక్టోబర్ నెల 21 వ తేదీన పోలీసు అమరవీరుల దినోత్సవం దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు. అక్టోబర్ 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు పోలీసు అమరవీరుల సంస్మరణార్థం వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రజలను భగస్వామ్యులను చేస్తూ పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. దీని ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు తమ విధులను నిర్వహించే విధానాన్ని ప్రజలకు తెలియజేయడంతో పాటు పోలీసు అమరవీరులను స్మరిస్తామన్నారు. ఇందులో భాగంగా మెగా రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. రక్తదానం వలన అత్యవసర పరిస్థితుల్లో రోగి ప్రాణాలను కాపాడుతుందన్నారు. తలసీమియా బాధితులకు ఎంతో అవసరమన్నారు. సామజిక బాధ్యతతో అందరూ రక్తదానం చేయాలని కోరారు. ఈ




కార్యక్రమం ద్వారా 160 యూనిట్లను సేకరించామని , సేకరించిన రక్తాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ సెంటర్ కు అందజేశామని పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం తెలిపారు. ఈ వారోత్సవాలను విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఈ పోటీలలో మరియు కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీం రావు, ఏసీపీలు వెంకటస్వామి, విజయకుమార్, యాదగిరిస్వామి లతో పాటు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి లతో పాటు వివిధ పలు సంస్థల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, అక్టోబర్ -29(మనం బ్యూరో):** తుఫాన్ నేపథ్యంల జిల్లాలో 2 రోజుల పాటు భారీ నుంచి కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో అక్టోబర్ 29, 30 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. నీటి వనరులలో నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.జిల్లావ్యాప్తంగా మత్స్యకారులు ఎవరు చేపలు పట్టడానికి వెళ్ళవద్దని సూచించారు. కల్వర్టులు దాటువద్దని, నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయవద్దని, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అత్యవసమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన సుడా చైర్మన్

### లెక్చరర్లకు తగు సూచనలు చేసి విద్యార్థినులకు భరోసా కల్పించారు



**కరీంనగర్ అక్టోబర్ 29(మనం బ్యూరో):** గంగాధర మండలం కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఘటన దృష్ట్యా కరీంనగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను నేడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించి లెక్చరర్లకు సిబ్బందికి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించి విద్యార్థినులకు భరోసా కల్పించారు.కళాశాలలో వసతులపై ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం విద్యకు వైద్యానికి ప్రాధాన్యత ఇస్తుందని సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.సాయంత్రం విద్యార్థినులు ఇంటికి వెళ్లే సమయంలో మెయిన్ గేటు వద్ద ఆకతాయిలు ఇబ్బంది పెడుతున్నారని విద్యార్థినులు సుడా చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే పోలీసు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు పోలీసులు మెయిన్ గేటు వద్ద పర్యవేక్షణ చేసి విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.డిఈవో గంగాధర్,ప్రిన్సిపాల్ నిర్మల, సూపరింటెండెంట్ కిరణ్ కుమార్,లెక్చరర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వర్షిత ఆత్మహత్య పై విచారణ జరిపించాలి





### శ్రీ వర్షిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి...

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...

**హుజురాబాద్, అక్టోబర్ 29 (మనం న్యూస్):** వంగర గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న శ్రీ వర్షిత కుటుంబాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి బుధవారం స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి పరామర్శించారు. కుటుంబ సభ్యులు మనోధర్యం కలిగి ఉండాలని, ఆత్మహత్య చేసుకున్న శ్రీ వర్షిత విషయంలో న్యాయం జరిగే వరకూ బిజెపి అండగా ఉంటుందని బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన శ్రీ వర్షిత అనే బాలిక ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. వంగర గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న శ్రీ వర్షిత ఆత్మహత్య విషయంలో ఆ పాఠశాల ప్రిన్సిపల్ పై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ప్రభుత్వ విద్యావ్యవస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు . ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అవసరాలను తీర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఫుడ్ పాయిజన్ లు శర మామూలుగా మారిపోయాయని ఆయన ఘాటుగా విమర్శించారు . విద్యాశాఖను చూస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ప్రభుత్వ పాఠశాలను చక్కదిద్దాలనే ఆలోచన లేకపోవడంతోనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి , సర్కార్ బడులు, రెసిడెన్షియల్ పాఠశాల లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి తక్షణం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న శ్రీ వర్షిత విషయంలో పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. శ్రీ వర్షిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మండల అధ్యక్షులు రాముల కొమురయ్య , పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు , మండల ప్రధాన కార్యదర్శులు మోడెపు వినయ్, పారిపెల్లి కొండాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మర్రి రవీందర్, కార్యదర్శి చిదురాల శ్రీనివాస్ రెడ్డి, యువ మోర్చాల అధ్యక్షులు నరెడ్ల చైతన్య రెడ్డి, మహిళా మోర్చాల ప్రధాన కార్యదర్శి బండారి లావణ్య, మీడియా కన్వీనర్ మూదం మధు, పట్టణ కన్వీనర్ గంగిశెట్టి ప్రభాకర్, రాంపూర్ బూత్ అధ్యక్షులు మంతెన వరదేశ్వర్, గాలిబ్ కుమార్, బద్దం రాజీ రెడ్డి, మండల నాయకులు , కార్యకర్తలు ఉన్నారు.

# 40మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

### చిగురుమామిడిలో చెక్కులను పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి



**చిగురుమామిడి అక్టోబర్29 (మనం న్యూస్,):** పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రైతు వేదికలో తహశీల్దార్,ఎంపీడీఓ ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను బుధవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కల్యాణ లక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహాశీల్దార్ తాడ స్వరూప రాణి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓరుగంటి భారతి దేవి,నాయకులు చిట్టుమల్ల రవీందర్,ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి,బోయిని వేణుగోపాల్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్,పూదరి వేణుగోపాల్ గౌడ్,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,తేలు వెంకన్న,వంగ కనకయ్య,మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి, గోగురి మురారి రెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీ మూర్తి రమేష్,సీనియర్ నాయకుడు గజ్జెల రాములు,సాంబారి బాబు,గూళ్ల రాజు,మధు,తదితరులు పాల్గొన్నారు.

# బహుముఖ విస్తరణతోనే సింగరేణి భవిష్యత్



### -ప్రక్రియ పారదర్శకంగా ఉంటే విజిలెన్స్ అవసరం ఉండదు

### -విభిన్న రంగాల్లో సింగరేణి సాధిస్తున్న పురోగతి అభినందనీయం..

### -సింగరేణి గ్లోబల్ ద్వారా అంతర్జాతీయ మైనింగ్ కార్యక్రమాలు

### సిఎండి బలరాం

**గోదావరిఖని, అక్టోబర్ 29 (మనం న్యూస్):** ప్రతి పనిలో/ ప్రక్రియలో పారదర్శకత ఉన్నప్పుడు విజిలెన్స్ అవసరం ఉండదని, లోప భూయిష్టంగా వ్యవస్థ ఉన్నప్పుడు అక్రమాలకు, అవినీతికి ఆస్కారం ఉంటుందని సింగరేణి సంస్థ మాజీ సిఎండి ఏపివిఎన్ శర్మ అన్నారు. ఈ మేరకు హైదరాబాద్ సింగరేణి భవన్ లో బుధవారం నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమంలో శర్మ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి సిఎండి ఎన్ బలరాం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏపివిఎన్ శర్మ మాట్లాడుతూ... సింగరేణి సంస్థలో పనిచేసిన కాలంలో తీసుకువచ్చిన సంస్కరణల గురించి సంక్షిప్తంగా ప్రస్తావించారు. సింగరేణి సంస్థ ప్రస్తుతం బొగ్గు ఉత్పత్తి చేస్తున్నప్పటికీ వ్యాపార విస్తరణ చర్యలు చేపట్టడం హర్షణీయమన్నారు. రానున్న కాలంలో బొగ్గుకు ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యం తగ్గిపోతుందని, ఇప్పటికే కొన్ని విదేశాల్లో బొగ్గు తవ్వకాన్ని నిలిపివేశారని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు విస్తరించడం హర్షించదగిన విషయమని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా సిఎండి బలరాం మాట్లాడుతూ... 1998 ప్రాంతంలో మూసివేతకు చేరువగా వెళ్ళిన సింగరేణి సంస్థకు తిరిగి ప్రాణ ప్రతిష్ట చేసిన గొప్ప అధికారి శర్మ అని ప్రశంసించారు. సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా ఒడిశా రాష్ట్రంలో బొగ్గు బ్లాక్ ను ప్రారంభించిందని, రాజస్థాన్ రాష్ట్రంతో కలిసి సోలార్, థర్మల్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తుందని, కర్ణాటక రాష్ట్రంలో బంగారం, రాగి అన్వేషణ జరుపుతోందని, ఈ విధంగా బహుముఖ వ్యాపార విస్తరణ చర్యలతో సింగరేణి గ్రీన్ ఎనర్జీ సంస్థగాను, సింగరేణి గ్లోబల్ లిమిటెడ్ సంస్థగాను విస్తరించనుందని తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, తిరుమల రావు, పలువురు అధికారులు శ్రీ ఏపివిఎన్ శర్మ సేవలను గుర్తు చేస్తూ కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్మెంట్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి వెంకన్న వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో జిఎం (కో-ఆర్డినేషన్) టి శ్రీనివాస్, అన్ని ఏరియాల జిఎంలు, కార్పోరేట్ జిఎంలు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం జిఎం కార్యలయ సెమినార్ హాలు లో నిర్వహించబడగా ఆర్జీ వన్ ఏరియా జిఎం లలిత్ కుమార్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, అన్ని గనుల మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



## నగరపాలక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

**కరీంనగర్ అక్టోబర్ 29(మనం బ్యూరో):** మెంతా తుఫాన్ పట్ల నగరపాలక సంస్థ అధికారులు, నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కరీంనగర్ లో బుధవారం రోజు పలుచోట్ల పర్యటించారు. నగరంలోని వి పార్క్ ప్రాంతంతోపాటు రాంనగర్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ మరియు పలు ప్రాంతాల్లో అధికారులు, డిజాస్టర్ సిబ్బందితో కలిసి పర్యటించి వర్షాబావ పరిస్థితులను పరిశీలించారు. అనంతరం నగరపాలక సంస్థలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించారు. కమాండ్ కంట్రోల్ ద్వారా నగరంలోని పలు ప్రాంతాలలో వర్షాలతో నీరు నిలిచిన ప్రదేశాలను వీక్షించారు. ఇంజనీరింగ్ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు డిజాస్టర్ సిబ్బందికి వర్షాల ప్రభావం పై పలు సలహాలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రఫులు తీసేయ్ మాట్లాడుతూ... మెంతా తుఫాన్ ప్రభావంతో మూడు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని అధికారుల అప్రమత్తంగా ఉండాలన్నారు. నగర ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వర్తించాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వరద నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా డిజాస్టర్ సిబ్బంది షిఫ్టుల వారిగా వీధుల చేపట్టాలన్నారు. నగర ప్రజలకు ఎక్కడ సహాయక చర్యలు చేపట్టాలన్నారు. నగర ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల పట్ల వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్లు, లోతట్టు ప్రాంతాల్లో ఎక్కడ వరద నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాంనగర్ ప్రాంతంలోని సమస్యకు త్వరగా శాశ్వత పరిష్కారం చూపేలా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ రాజ్ కుమార్, ఈ ఈ సంజీవ్ కుమార్, డి ఈ లచ్చిరెడ్డి, డిజాస్టర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జా వివాదం కొత్త మలుప




## జగిత్యాల రాజకీయాల్లో ఉద్రిక్తత

## రోజుకో మలుపు తిరుగుతున్న రాజకీయ రంగం

**జగిత్యాల అక్టోబర్ 29 ( మనం ప్రతినిధి ):** జగిత్యాల రాజకీయాల్లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి.. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వివాదం ఊపందుకుంటున్న వేళ, జగిత్యాల పట్టణ నడి బొడ్డున రూ. 100 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జా వివాదం భూమితో పాటు పెట్రోల్ బంక్ వ్యవహారాన్ని మంచాల కృష్ణ అనుకూలంగా మలచుకునే ప్రయత్నం చేస్తున్నాడా.? జగిత్యాల మున్సిపాలిటీకి చెందిన రూ.100 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిలో మంచాల కృష్ణ పాత్ర ఎంటి.? అనే ప్రశ్న స్థానిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అక్రమంగా కబ్జా చేసిన భూమిలోనే పెట్రోల్ బంక్ నిర్వహణ జరుగుతోందా.? యావర్ రోడ్డు వెడల్పుకు పెట్రోల్ బంక్ వల్ల ఆటంకం కలుగుతుందని గతంలోనే రాజకీయ నాయకులు ధర్నా చేసినప్పటికీ. మంచాల కృష్ణ ఆ ఆరోపణలను ఎప్పుడూ ఖండించలేదు. ఇప్పుడు మాజీ మంత్రి జీవన్ రెడ్డి చేసిన బహిరంగ ఆరోపణలకు మంచాల కృష్ణ ఉటా ఉటిగా కొంతమంది పాత్రికేయులతో సమావేశం పెట్టి వివరణ తెలుపడం వెనుక ఎవరి పాత్ర ఉందా అతని వెనుక ఏదైనా రాజకీయ శక్తి ఉందా? అనే అనుమానాలు పట్టణ వాసులు వ్యక్తం చేస్తున్నాట్టు ఆరోపణలు వెల్లు వేత్తుతున్నాయి. కొన్ని దిన పత్రికలతో పాటు యూట్యూబ్ ఛానెళ్లు వరుస కథనాలు ప్రసారం చేసినప్పటికీ, ఈ అంశంపై జీవన్ రెడ్డి వ్యతిరేక వర్గాన్ని ఉపయోగించుకొని ప్రభుత్వ భూమిని సక్రమం చేసుకునే ప్రయత్నంలో భాగమేనా.?మాజీ మంత్రి ఆరోపణలను ఖండించేందుకు మంచాల కృష్ణ కు ధైర్యం..? వెనకుండి ఏ రాజకీయ నాయకుడైనా నడిపిస్తుండా.? అనే సందేహాలు ప్రజల్లో బలంగా వినిపిస్తున్నాయి. జగిత్యాల నడిబొడ్డున ఉన్న ఈ భూమి వివాదం త్వరలోనే పట్టణ రాజకీయ సమీకరణాలను మార్చే అవకాశం ఉందని స్థానిక రాజకీయ వర్గాలు విశ్లేషించుకోవడం చర్చనీయాంశంగా మారింది.

### ప్రభుత్వ ఆస్తులు సంరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యతః మాజీ మంత్రి జీవన్ రెడ్డి...


జగిత్యాల పట్టణంలోని సర్వే నంబర్ 138లో రూ.100 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణ పై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇందిరా భవన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన యాజమాన్య హక్కులను కోర్టు ఎప్పుడూ ధృవీకరించలేదు. 1952లో కేటాయింపు జరిగిందని చెబుతుండగా 1958 పత్రాన్ని చూపడం అనుమానాస్పదం అన్నారు. పెట్రోల్, డీజిల్, కిరోసిన్ పంపు ఏర్పాటు కోసం ఇచ్చిన స్థలం మినహా మిగిలిన భూమిని మున్సిపాలిటీ స్వాధీనం చేసుకోవాలని పేర్కొన్నారు. కోర్టు సివిల్ కోర్టులోనే యాజమాన్య హక్కులు తేల్చుకోవాలని సూచించిందని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆస్తులు కాపాడటం నా బాధ్యత. ఆక్రమణదారులు ఎంతటి వారైనా ప్రభుత్వం వెనకడుగు వేయదు. హైడ్రా వ్యవస్థను జిల్లాలకు విస్తరించాలని జీవన్ రెడ్డి అన్నారు.ఈ ఇట్టిజూడముసలంతో నైనా జగిత్యాల రూపురేకలు మారాభోతున్న అని లోలోపల సంతోషహాన్ని పడుస్తున్న పరిస్థితి నెలకొంది

## ఎండిపోయిన చెట్ల కొమ్మల వలన తృటిలో తప్పిన ప్రమాదం



**కొడిమ్యాల. అక్టోబర్ 29 (మనం న్యూస్):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో దొంగల మర్రి చెక్ పోస్ట్ దగ్గర కొండగట్టు గుట్ట పైకి వెళ్లే కమాన్ దారి పక్కన ఎండిపోయిన చెట్టు కొమ్మలు కురుస్తున్న వర్షం వలన బుధవారం రాత్రి సుమారు 6:25 నిమిషాలకు చెట్టుకొమ్మలు విరిగి రోడ్డుపైన వెళుతున్న వాహన దారం పైన పడుతుండే, తృటిలో ప్రమాదం తప్పిందని అక్కడ బస్ కోసం నిలబడ్డ ప్రజలు, విద్యార్థులు, అనుకుంటున్న సమయంలో నాచుపల్లి గ్రామం నుంచి వస్తున్న మరో వాహనదారుడు పడుతుండే ఇది చూసిన విద్యార్థులు చెట్ల కొమ్మలు రోడ్డుపై నుంచి కొన్నేటిని తొలగించడం జరిగింది. కొడిమ్యాల మండలంలో రోడ్డు పక్కన ఎండిపోయిన చెట్లను ప్రమాదాలు జరగకముందే తొలగించాలని, అధికారులను, ప్రజలు, వాహనదారు, కోరుతున్నారు.

## శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి వెండి నామాల అందజేత



**కొడిమ్యాల.అక్టోబర్ 29 ( మనం న్యూస్):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి కోడిమ్యాల వాస్తవ్యులు చెన్న రాజ మల్లయ్య, లలితాబాయి దంపతులు తమ కుటుంబ సమేతంగా స్వామివారికి వెండి నామాలు సమర్పించారు.స్వామివారిపై భక్తి, విశ్వాసంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.వెండి నామాలను ఆలయ అర్చకులకు అందజేయగా, వారు ఆలయ అర్చకులు నాగరాజు రమేష్ తీర్థప్రసాదాలు అందజేసి స్వామివారి అనేక అనేక మంగళ శాసనాలతో కుటుంబ సభ్యులను స్వామివారి ఆశీస్సులతో ఆశీర్వదించారు.ఆలయ నిర్మాణం, అభివృద్ధికి సహకరిస్తున్న భక్తులందరికీ నిర్మాణ కమిటీ తరఫున, గ్రామస్థుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ మంత్రి కుటుంబానికి పిఎస్ఆర్ పరామర్శ



**వెల్గటూర్,అక్టోబర్29(మనం న్యూస్):** మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి ఇటీవల మృతి చెందగా బుధ వారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాస రావు వారి స్వగృహంలో వారి తండ్రి చిత్రపటానికి పూలతో నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### ఎకరాకి రూ.40వేల నష్టపరిహారం చెల్లించాలి

### హుజురాబాద్ పిఎసిఎస్ చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి



**హుజురాబాద్, అక్టోబర్ 29 (మనం న్యూస్):** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షాల వల్ల కోతకు వచ్చిన వరి, పత్తి తదితర పంటలకు ఎంతో నష్టం వాటిల్లుతుందని, అకాల వర్షాలతో పంటలు నష్టపోతున్న రైతన్నకు ఎకరాకు రూ.40 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హుజురాబాద్ సింగిల్విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అకాల వర్షాలతో కోతకు వచ్చిన వరి పంటలు గింజలు నేలరాలి రైతులు తీవ్ర ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందన్నారు. కొంతమంది రైతులు కోసిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్లి కుప్పలు పోయేగా సకాలంలో కొనుగోలు జరగకపోవడంతో వర్షానికి తడిసి ధాన్యం ముద్ద అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని బే షరతుగా కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి రైతులను ఆదుకునేందుకు తక్షణమే తగిన చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు ఉచితంగా టార్పలిను కవర్లు ఇచ్చి కోసి ఆరబెట్టిన ధాన్యం తడవకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను, ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మహిళ సమాఖ్య సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని

### ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు కు వినతి పత్రం అందించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహమ్మద్ షాకిర్ సిద్ధిఖి





**మెట్ పల్లి అక్టోబర్ 29 ( మనం న్యూస్)** పట్టణంలోని 12వ వార్డు లో నూతనంగా ఏర్పాటైన. శ్రీధర్ బాబు మహిళా సమాఖ్య, సోనియాగాంధీ మహిళా సమాఖ్య, ఇందిరా గాంధీ సమాఖ్య సంఘ లకు రుణాలు మంజూరు చేయాలని. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహ్మద్‌షాకీర్ సిద్ధిఖి బుధవారం మంత్రి శ్రీధర్ బాబు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. హైదరాబాదులోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి రుణాలు మంజూరు చేసే విధంగా కృషి చేయాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి రుణాలు మంజూరు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు షాకీర్ తెలిపారు.

# ఓదెల మండలంలో అత్యధికంగా 70.5 మిల్లీమీటర్ల వర్షపాతం

### పెద్దపల్లి జిల్లాలోని అత్యధిక వర్షపాతం ఓదెల మండలం

### ఓదెల మండలంలో అత్యధిక వర్షపాతం నమోదు కావడంతో అన్నదాతల ఆందోళన





**ఓదెల అక్టోబర్ 29,(మనం న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో బుధవారం రికార్డు స్థాయిలో అత్యధికంగా 70.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం అక్టోబర్ 29 ఉదయం నుండి సాయంత్రం 6 గంటల వరకు జిల్లాలోనే అత్యధికంగా ఓదెల మండలంలో 70.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు తెలిపారు.జిల్లాలోని ఓదెల మండలంలో అత్యధిక వర్షపాతం నమోదు కావడంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు అకాల వర్షానికి చేతికి రాకుండా పోతుందేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.మండలంలో అత్యధిక వర్షపాతం నమోదు కావడం వల్ల ప్రజలు ఆందోళన చెందవద్దని అకాల వర్షానికి జాగ్రత్తలు పాటించాలని అవసరమైతే తప్ప బయటకు వెళ్ళవద్దని అధికారులు సూచించారు.

## జమ్మికుంట మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవులు



**జమ్మికుంట, అక్టోబర్ 29 (మనం న్యూస్):** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు వరుసగా నాలుగు రోజులు సెలవులు ప్రకటించామని మార్కెట్ ఛైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం తెలిపారు. తుఫాన్ కారణంగా ఖరీదారులు, అడ్తిదారుల విన్నపం మేరకు ఈ నెల 30, 31, నవంబర్ 1న మార్కెట్ యార్డుకు మూడు రోజులు సెలవు, ఆదివారం సాధారణ సెలవు ఉంటుందని తెలిపారు. తిరిగి సోమవారం నుండి జమ్మికుంట మార్కెట్లో పత్తి క్రయవిక్రయాలు ప్రారంభమవుతాయని ఈ విషయాన్ని రైతులు, వ్యాపారులు, కార్మికులు గమనించాలన్నారు.

## పూడూరు రామాలయ నిర్మాణానికి మల్లవ్వ, నర్సయ్య, వీరిలా దాతలు ముందుకు రావాలి



**కొడిమ్యాల. అక్టోబర్ 29 (మనం న్యూస్ ):** కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలో రామాలయ నిర్మాణానికి పెద్ది మల్లవ్వ, నర్సయ్య తండ్రి పోచయ్య 11116/- పదకొండు వేల ఒక వందపదహరు రూపాయలు విరాళంగా ఇచ్చారు. దాతలకు రామాలయ కమిటీ సభ్యులు, కడారి మల్లేశం,వడ్లకొండ నర్సయ్య,పైడిపల్లి సతీష్ రావు, ఇనుకొండ ప్రభాకర్ రెడ్డి, తాడ్వాయి అన్వేష్ రెడ్డి, కుంట శ్రీనివాస్, కుంట రవి, గ్రామస్తులు, ప్రజలు, కృతజ్ఞతలు తెలిపారు.

## మల్యాల మండల ప్రజలకు పోలీస్ వారి విజ్ఞప్తి



**మీ రక్షణ మా బాధ్యత**

**మీరు క్షేమంగా ఉండాలి**

**పోలీసులు ఉన్నది మీ కోసం**

మల్యాల, అక్టోబర్29,( మనం న్యూస్):: మొంథా తుపాన్ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నరేష్‌కమార్ సూచించారు. మల్యాల మండలంలోని పలు గ్రామాలలో చెరువులు, కుంటలు నిండుకుండాలా ఉన్నాయి... చెరువులు మత్తడి పోసే అవకాశం, వాగులు పొంగే పరిస్థితులు ఉన్నాయి... మత్తడి, వాగులు దాటే ప్రయత్నం చేయకండి.. రోడ్డుపై వెళ్ళేటప్పుడు గుంతలు గమనించండి. అత్యవసర సమయంలోనే బయటకు వెళ్లాలని సచించారు.

# పశువులను రోడ్లపైకి వదిలితే రూ.10 వేల జరిమానా

**ఆర్ఎంసి కమీషనర్ జె ఆరుణ శ్రీ**

**గోదావరిఖని, అక్టోబర్ 29 (మనం న్యూస్)::** యజమానులు తమ పశువులు రోడ్లపైకి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్, అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ. సెప్టెంబర్ 23న నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లపై తిరుగుతున్న పశువులను సంజయ్ గాంధీ నగర్లోని గోశాలకు తరలించే చర్యలు చేపట్టామని, ఇప్పటివరకు 77 పశువులను గోశాలకు తరలించినట్లు పేర్కొన్నారు. కాగా పశువుల యజమానులు 31 పశువులను విడిపించుకెళ్ళారని, ఇకపై ఆవులతోపాటు గేదెలను సైతం బంధించి గోశాలకు తరలిస్తామని హెచ్చరించారు. యజమనులు నగరపాలక సంస్థకు రూ.10 వేల జరిమానాతో పాటు రోజుకు రూ.250 చొప్పున నిర్వహణ ఖర్చులు చెల్లించాల్సి ఉంటుందని స్పష్టంచేశారు.

## ప్రజలకోసం పనిచేసే వారినే గెలిపించండి

**అర్బన్ బ్యాంకు డైరెక్టర్ అభ్యర్థుల ప్రచారం**



**జగిత్యాల అక్టోబర్ 29(మనం న్యూస్):** అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో పనిచేసే నాయకులు, సమర్థులను ఎన్నుకోవాలని డైరెక్టర్ అభ్యర్థులు కూసరి అనిల్, మునిపల్లి ఫణిత, గాదే కార్తీక్, అక్కెనపల్లి కాశినాథౌ లు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. నల్లా గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కూసరి అనిల్ కుమార్, సిలిండర్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని మునిపల్లి ఫణిత, గ్లాస్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని అక్కేనపెళ్ళి కాశినాథౌలు ఓటర్లను కోరారు. బుధవారం అక్కినపెల్లి కాశీనాథం కూసరి అనిల్, ఫణిత, గాదె కార్తీక్ లు జగిత్యాలలో ప్రచారం నిర్వహించి, ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. నవంబర్ 1 న జరిగే పోలింగులో ఓటర్లు పెద్ద ఎత్తున పాల్గొని తమకు మద్దతు తెలిపి గెలిపించాలని వారు కోరారు.

## పోలీసులకే సవాలు విసురుతున్న దొంగలు



**మొన్న ఇల్లందకుంట మండలం.**

**నిన్న జమ్మికుంట పట్టణం**

**వరుస దొంగతనాలతో భయాందోళనలో ప్రజలు**

**జమ్మికుంట, అక్టోబర్ 29 (మనం న్యూస్):**జమ్మికుంట పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో ఉన్న ఓ బంగారం షాపులో మంగళవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తి తాళం పగలగొట్టి దొంగతనానికి పాల్పడి పోలీసులకే సవాల్ విసిరాడు. సోమవారం అర్ధరాత్రి సమయంలో ఇల్లందకుంట మండలం రాచపల్లి గ్రామంలో గుర్తుతెలియని దుండగులు ప్రభుత్వ పాఠశాల కార్యాలయం గది తాళం పగలగొట్టి అందులోని బీరువాను ఓపెన్ చేయడంతోపాటు రెండు తరగతి గదుల తలుపులను ధ్వంసం చేశారు. అంతటితో ఆగకుండా గ్రామ ప్రధాన కూడలిలో ఉన్న మూడు షాపుల తాళాలను పగలగొట్టిన విషయం విధితమే. ఆ విషయం మరవక ముందే మరుసటి రోజు మంగళవారం అర్ధరాత్రి సమయంలో జమ్మికుంట పట్టణంలోని ఒక బంగారం షాపుతో పాటు సెల్ఫోన్లు విక్రయించే షాపులో సైతం దొంగతనం చేసేందుకు గుర్తుతెలియని దుండగుడు ప్రయత్నించాడు అంటే పోలీసుల గస్తీ ఏ విధంగా ఉందో అర్థమవుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాలలోనే దొంగతనాలు జరుగుతున్నాయి అంటే మారుమూల ప్రాంతాలలో ఉన్న గృహాల పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. రద్దీగా ఉండే ప్రాంతాలలోనే దుండగులు దొంగతనానికి పాల్పడుతున్న తీరు చూస్తుంటే వారు పోలీసులకు సవాలు విసురుతున్నారనే చర్చ పట్టణంలో జోరుగా జరుగుతుంది. జమ్మికుంట పట్టణంలోని వీణవంక రోడ్డు లో ఉన్న ఎస్ఎల్ఎస్ జ్యువెలరీ దుకాణం యజమాని గత ఐదు రోజులుగా షాపును మూసి ఉంచడంతో అదే అదునుగా భావించిన గుర్తు తెలియని వ్యక్తి మంగళవారం అర్ధరాత్రి సమయంలో షాపు షట్టర్ తాళం పగలగొట్టి షాపులో నుండి ఐదు గ్రాముల బంగారం ఎత్తుకెళ్లాడు. అంతేకాకుండా పాత సిటీ కేబుల్ లైన్లో ఉన్న డిస్కౌంట్ స్టోర్ సెల్ షాప్ షట్టర్ తాళమును పగలగొట్టి దొంగతనానికి యత్నించాడు. రెండు షాపులలో షెటర్లు పగలగొట్టిన విషయాన్ని తెలుసుకున్న సీఐ రామకృష్ణ గౌడ్ ఉన్నతాధికారులకు సమాచారం అందించడంతో జిల్లా నుండి డాగ్ స్కాడ్, వేలి ముద్ర నిపుణులు వచ్చి సంఘటన స్థలంలో పూర్తి వివరాలను సేకరించారు. జమ్మికుంట పట్టణంలో మంగళవారం రాత్రి జరిగిన దొంగతనంపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని త్వరలోనే దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని పట్టుకుంటామని సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**– సీపీ గౌష్ ఆలం**

**కరీంనగర్, అక్టోబర్ 29(మనం బ్యూరో):** తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం, బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తుఫాన్ ప్రభావం వల్ల కమిషనరేట్ పరిధిలో అక్టోబర్ 29 మరియు 30 తేదీలలో విస్తృతంగా భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో, ప్రజల భద్రత దృష్ట్యా సీపీ కీలక ఆదేశాలు జారీ చేశారు. అత్యవసరమైతే తప్ప ఎవరూ తమ ఇళ్ల నుండి బయటకు రావద్దు.ప్రయాణాలు పూర్తిగా వాయిదా వేసుకోవాలి. ప్రమాదకరమైన ప్రాంతాల వైపు వెళ్లవద్దు. ఎటువంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ +918712670744 ,+918712670745 నంబర్లకు కాల్ చేయవచ్చని తెలిపారు. అన్ని పోలీసు స్టేషన్ల ఎస్.హెచ్.ఓ.లు అప్రమత్తంగా ఉండాలి.వారి వారి స్టేషన్ పరిధిలోని గ్రామాలు మరియు పట్టణ ప్రాంతాలలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి.ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సీపీ గౌష్ ఆలం ఆదేశించారు.భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ప్రభుత్వ సూచనలను పాటించాలని సీపీ గౌష్ ఆలం కోరారు.

## వైశామ్యాలుమరచి బావ బామ్మర్దుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం



**కోరుట్ల అక్టోబర్ 29 (మనం న్యూస్):** రక్తసంబంధీకులే దరిచేరనీయని నేటి రోజులలో కులాలకతీతంగా మతాలకు సంబంధం లేకుండా బాపు, అన్న, మామ, బావ, బామ్మర్ది, అక్క, వదిన, చెల్లి, అని అనేక రకాలైన ప్రేమానురాగాల అప్యాయతలతో పలకరించే బంధుత్వాలు నేటికీ పల్లెటూర్లలో అనేక చోట్ల ప్రతిబింబిస్తుంటాయి. పట్టణాల నుండి వచ్చిన వారు వీరి బంధుత్వం చూసి ఒకే కులం వారు దగ్గరి బంధుత్వం తో పిలిచే ఆత్మీయ బంధువులనుకోవడంలో సందేహమే ఉండదు. అలాంటి ప్రేమానురాగాలు గల అనేక పల్లెటూర్లలో ఒక జగిత్యాల జిల్లాలోని మారుమూల ప్రాంతమైన భీమారం గ్రామానికి చెందిన బావ బామ్మర్దుల అపూర్వ కలయిక ఎందరినో ఆనందంతో పాటు ఆశ్చర్యానికి గురి చేసింది వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా భీమారం మండలం రాజలింగంపేటలో బావ బామ్మర్దుల ఆత్మీయ సమ్మేళన వేడుకలు బావ బామ్మర్దుల మధ్య ఇలాంటి కల్మషం లేకుండా ఎంతో ఆత్మీయతతో బుధవారం ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ పట్టణానికి చెందిన వ్యాపారవేత్త కస్తూరి నాగరాజు తనకు సుపరిచితమైన గ్రామమైన భీమారంలో కులాలకు ఆతీతంగా వరుసకు బావ బామ్మర్దులైన వారందరినీ ఒకచోట చేర్చి సన్మానం చేసి ఈ బంధ మీనాటిది కాదు ఎన్నెన్నో జన్మల బంధం మరెన్నో కష్టసుఖాలలో కలిసి పాలుపంచుకుందామని మనస్ఫూర్తిగా ఆకాంక్షించి బామ్మర్ది వరసైన వారందరికీ ఘనంగా విందు ఇచ్చి ప్రేమతో సత్కరించారు. నాగరాజుకు గత 25 సంవత్సరాల నుండి రాజలింగంపేట గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కలిగి వ్యాపార రీత్యా స్నేహాన్ని ఏర్పాటు చేసుకొని సొంత ఇంటి కుటుంబ సభ్యుల వలి కలిసి మెలిసి ఉండడంతో ఎన్నో రోజులుగా మనసులో ఉన్న ఆలోచనను ఆవిష్కృతం చేసేందుకు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. కులాలకు అతీతంగా బావ బామ్మర్దులు కల్మషం లేకుండా అలయ్ బలయ్ చేసుకుని నాగరాజు బావని ఆత్మీయంగా ఘనంగా శాలువాతో సత్కరించి ఆప్యాయతను చాటారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గజం శంకర్, ఎన్ఆర్ఐ మల్లేష్ కోరెపు, బండారి శేఖర్, క్యాతం సత్తిరెడ్డి, గండ్ర సురేందర్ రావు, చిలివేరి భూమయ్య,అంబటి భూమయ్య, రమేష్, వోలవేని తిరుపతి,నేరెల్ల మహేష్ గౌడ్,రాజు, నారాయణ, సత్తయ్య,గంగారాం,రవి,బండపెల్లి సంజీవ్, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంట పరిహారం చెల్లింపుకు చర్యలు



**-- అటవీశాఖ అధికారులు**

**కాసిపేట, అక్టోబర్ 29(మనంన్యూస్):** వన్యప్రాణుల దాడిలో పంట నష్ట పోయిన విషయాన్ని, పై అధికారుల దృష్టికి తీసుకుపోయి, రైతులకు నష్ట పరిహారం చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని, కాసిపేట మండలం ముత్యంపల్లి డిప్యూటి రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్ అన్నారు.బుధవారం మల్కెపల్లి, తాటిగూడ గ్రామ రైతులు సాగుచేసిన పంటలను పరిశీంచారు. అడవి పందుల దాడిలో ధ్వంసం అయినా పంటలను, మండల వ్యవసాయాధికారి ప్రభాకర్, రెవెన్యూ, పంచాయతి సిబ్బంది, రైతులతో కలిసి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ, వన్యప్రానుల వలన పంటలు నష్టపోయిన, రైతులు, వ్యవసాయ కూలీల పై దాడులు జరిగిన వేంటేనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అటవీ జంతువుల నుండి పంటలను కాపాడుకునేందుకు సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవడం, పాత చీరలను కంచె చుట్టూ కట్టడం, సల్ఫార్ పూత తో సుతిల్ తాడు కట్టడం, టపాకాయలు పేల్చడం లాంటివి చేయాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమం లో ఆయా శాఖల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.